తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
26 ఆగష్టు 2025
పేజీలు : 8

# సులభ పద్ధతిలో పింఛన్ల పంపిణీకి చర్యలు

**పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్లకు ఎఫ్.ఆర్.ఎస్ మొబైల్స్, బయోమెట్రిక్ యంత్రాలను పంపిణీ చేసిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి,ఆగస్టు 25(జనంసాక్షి) :** చేయూత ఫించన్లను సులభ పద్ధతిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గ్రామీణ ప్రాంతాల్లో చేయూత పెన్షన్లు పంపిణీ చేసే పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్లకు ఎఫ్.ఆర్.ఎస్ మొబైల్స్, బయోమెట్రిక్ యంత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆరోగ్యం క్షీణించి మంచాన పడ్డ చేయూత పథకం లబ్ధిదారులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం నేరుగా ముఖ గుర్తింపు పద్ధతి ఆధారముగా (ఎఫ్.ఆర్.ఎస్) పోస్టల్ పెన్షన్లు సులభముగా పంపిణీ చేయుటకు 22 మంది పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్లకు మొబైల్స్, బయోమెట్రిక్ యంత్రాలను (మంత్ర డివైజ్) అందిస్తున్నా మని అన్నారు.జిల్లాలోని నాలుగు మండలాలలో (మంథని, జూలపల్లి, రామగిరి మరియు సుల్తానాబాద్) 44 గ్రామాలలో గల 6921 మంది పింఛను దారులకు సులభముగా పింఛన్లు పంపిణి చేయుటకు ఈ యంత్రాలను ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని , అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన బోధన్ ఎమ్మెల్యే

**బోధన్, ఆగస్టు 25 ( జనంసాక్షి ) :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను సోమవారం సాలూర మండలంలోని ఖాజాపూర్, మందర్న, హున్స గ్రామాలలో దెబ్బతిన్న సోయా పంటను బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ మేరకు నష్టపోయిన పొలాలను పరీక్షించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రైతులకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వెంట టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్, నాయకులు మందర్న రవి, చీల శంకర్, ఖాజాపూర్ అశోక్, అల్లే జనార్దన్, అల్లే రమేష్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం చాలురా మండల కేంద్రంలోని గ్రంథాలయ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు.

## ప్రణవ్ నివాసానికి కాంగ్రెస్ అగ్ర నాయకులు 9

## అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

కలెక్టర్ కోయ శ్రీ హర్ష వార్తా 7వ పేజీలో

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజిద్దాం 7

## కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ దిష్టి బొమ్మ దగ్ధం

**42 శాతం రిజర్వేషన్ పై, వోట్ చోరీ పై సమాధానం చెప్పలేక పిసిసి అధ్యక్షుడి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బిజెపి గుండాలు..**

**ప్రజలను తప్పుదోవ పట్టించేలా బిజెపి వ్యవహారం**

**పద్ధతి మార్చుకోకపోతే ఊరుకోం నా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్..** 2





## బిజెపి, కేంద్ర మంత్రి బండి సంజయ్ పై పీసీసీ చీఫ్ వి మతి లేని వ్యాఖ్యలు

**ఓట్ చోరీతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందా..?**

**పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ కరీంనగర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి..**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర..**

**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 25 (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీపై, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ మతి లేకుండా మాట్లాడుతున్నారని , ఆయన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు.

మిగతా 9లో

# బోధన్‌లో 90 మంది దివ్యాంగులకు

## సహాయ ఉపకరణాల గుర్తింపు



**బోధన్, ఆగస్టు 25 ( జనంసాక్షి ) :** తెలంగాణ విద్యాశాఖ సమగ్ర శిక్ష మరియు భారత కృత్రిమ అవయవాల తయారీ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బోధన్ డివిజన్ లోని దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాల గుర్తింపు మరియు నిర్ధారణ శిబిరాన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల జేసీ నందు ఏర్పాటు చేయడం జరిగిందని బోధన్ మండల విద్యాధికారి నాగయ్య గారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ మాట్లాడుతూ, గత సంవత్సరం భారత కృత్రిమ అవయవాల తయారీ సంస్థ ద్వారా 30 లక్షల సహాయ ఉపకరణాలు దివ్యాంగ విద్యార్థులకు అందించడం జరిగిందని తెలిపారు. ఈరోజు శిబిరంలో దాదాపు 130 మంది దివ్యాంగులు శిబిరానికి రావడం జరిగిందని వీరిలో 90 మంది విద్యార్థులకు సహాయ ఉపకరణాలు అవసరం అవుతాయని బోధన్ మండల విద్యాధికారి నాగయ్య తెలిపారు. బోధన్ డివిజన్ లో 90 మంది విద్యార్థులకు సహాయ ఉపకరణాలు అవసరం అవుతాయని రానున్న 45 నుంచి 90 రోజుల్లో సహా ఉపకరణాలు అందించడం జరుగుతుందని సమగ్ర శిక్ష జిల్లా ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వ వైద్యులు భాస్కర్ రావు మాట్లాడుతూ, మూఢనమ్మకాలు లేకుండా తల్లిదండ్రులు శాస్త్రీయ దృక్పథం అలవాచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ద్వివేది ఓం, రుక్మిణి ప్రత్యేక అవసరులు గల విద్యార్థుల ఉపాధ్యాయులు విశ్వనాథ్, మురళి,శంకర్, ఐఆర్పిలు జయరాం, పద్మ, లతా గంగమణి సి ఆర్ పి విజయ్ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మాజీ బీసీ జాతీయ చైర్మన్ బిందేశ్వర్ ప్రసాద్

## మండల్ 107వ జయంతి



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 25 (జనంసాక్షి) :** బీసీ రిజర్వేషన్ల ప్రదాత, బీహార్ మాజీ ముఖ్యమంత్రి, మాజీ బీసీ జాతీయ చైర్మన్ బిందేశ్వర్ ప్రసాద్ మండల్ 107వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్టు షావల్ అండ్ డ్రిల్ సెక్షన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ.... మండల్ జీవితం ఓ సామాజిక సంతకం, బీసీల చైతన్య ప్రవంతి, సామాజిక న్యాయం సహజ న్యాయ, చట్టబద్ధ న్యాయం అసమానంగా ఉన్న నేపథ్యంలో ఓబీసీలకు అంత దామాషా ప్రకారం సహజ న్యాయ సూత్రానికి కట్టుబడి ఏర్పడిందేన్నారు. ఆయన చేసిన సేవలను, కృషిని అనేక విధాలుగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్‌డిబిసి అసోసియేషన్ అధ్యక్షుడు గాలిపల్లి రవీందర్, జిగురు రవీందర్ ఆర్జీ-2 బిసి జనరల్ సెక్రెటరీ కొంగర రవీందర్, ఆర్. మాచర్ల శ్రీధర్, వేముల కిరణ్, బొడ్డు రమేష్, ప్రకాష్, రాజ సాగర్, ఆనంద్, యు. శ్రీనివాస్, రాజేశం, పోషయ్య, కొమురయ్య, వడ్లకొండ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి నివాళులర్పించి బాలాజీ



**ముత్తారం ఆగస్టు 25( జనంసాక్షి)** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన జంగిటి రాములు మృతిచెందగా వారి పార్థివ దేహానికి సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య కలసి సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు నర్ర మల్లయ్య,మాజీ ఎంపీటీసీ బండ సమ్మయ్య,నాయకులు నేతేట్ల భారతి,చెల్కల ఓదెలు, కోటగిరి శ్రీ శైలం,నర్ర రాజేశం,చెల్కలనరేందర్,కిషన్, నేతేట్ల శ్రవణ్,ఇట్టం గట్టయ్య, బాత్తులమల్లయ్య, తోపాటు తదితరులు పాలొగొన్నారు

# కార్మిక హక్కులను నేరవేర్చడంలో గుర్తింపు,ప్రతినిధ్య సంఘాలు విఫలం



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 25 (జనంసాక్షి) :** సింగరేణి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు గెలిచిన ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు నేరవేర్చలేదని టీబీజీకెఎస్ డివిజన్ ఉపాధ్యాక్షుడు అయిలీ శ్రీనివాస్ ఆరోపి ంచారు. సోమవారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డారు. ముందుగా సమస్యలతో కూడిన వినతి పత్రాలను విడుదల చేశారు. సింగరేణి ఉద్యోగుల హక్కులను కాపాడడంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు ఘోరంగా విఫలం చెందాయన్నారు. 47 హామీలు ఇచ్చిన ఏఐటీయూసీ, 6గ్యారంటీలు ప్రకటించిన ఐఎన్‌టీయూసీ ఉన్నికలలో గెలిచి ఇప్పుడు కార్మికులకు మొండి చేయి చూపించాయన్నారు. కార్మికులకు ఆధాయపు పన్ను అలవెన్స్‌లపై ఆధాయపన్ను యాజమాన్యమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనారోగ్య సమస్యలతో మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరిని అన్‌ఫిట్ చేయాలని, జూలై నెలలో ఫిట్ ఫర్ సేమ్ జాబ్ ఉత్తర్వులు ఇచ్చిన 50మంది ఉద్యోగులను తిరిగి మెడికల్ బోర్డుకు పిలిచి వారందరిని అన్‌ఫిట్ చేయాలని డిమాండ్ చేశారు. వేలంపాటతో సంబంధం లేకుండా సింగరేణికి నూతన బొగ్గగనులు కేటాయించాలన్నారు. కొత్త బదిలీ పాలసీని రద్దు చేసి పాత పద్దతినే కొనసాగించాలన్నారు. మారుపేర్లతో పని చేస్తూ అన్‌ఫిట్ అయిన కార్మికుల పిల్లలకు వన్‌టైం సెటిల్‌మెంటు క్రింద ఉద్యోగాలు ఇచ్చి వారిని ఆదుకోవాలన్నారు. వీటన్నింటిపై ఈ నెల 28న బొగ్గ గనులపై నల్లబ్యాడ్జీలు ధరించి హెచ్‌ఓడీలకు వినతి పత్రం అందజేయడం, 29న అన్ని ఏరియా జీఎంలకు వినతి పత్రాలు సమర్పించడం జరుగుతుందని, అలాగే సెప్టెంబర్ 2న కొత్తగూడెం కార్పోరేట్ కార్యాలయం ముందు సాయంత్రం 3గంటలకు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఛలో కొత్తగూడెం ధర్నా కార్యక్రమానికి కార్యకర్తలు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు చెరుకు ప్రభాకర్ రెడ్డి, డి. సురేందర్, బేతి చంద్రయ్య, ముస్కుల అనిల్ రెడ్డి, కస్తూరి నారాయణ రెడ్డి, బండారి కమలాకర్, అశోక్, బేతి రవితేజ, సాయి పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి ఆప్తుడు ప్రవీణ్ మహారాజ్ : బోధన్ ఎసిపి శ్రీనివాస్



**బోధన్, ఆగస్టు 25 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ప్రతి ఒక్కరికి ఆప్తుడిగా సేవలందిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రవీణ్ మహారాజ్ సేవలు ప్రశంసనీయమని బోధన్ ఎసిపి శ్రీనివాస్ స్పష్టం చేశారు. మారుతి మందిరం ప్రధానార్చకులు ప్రవీణ్ మహారాజ్ కు ఇటీవల తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్యలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులైనారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సన్మాన సమావేశంలో బోధన్ పట్టణం నలుమూలల నుండి ప్రముఖులతో పాటు సామాన్య ప్రజలు సైతం అధిక సంఖ్యలో హాజరయ్యారు. పార్టీలకు అతీతంగా ప్రవీణ్ మహారాజ్ చేసిన సేవలను కొనియాడుతూ ప్రతి ఒక్కరూ ఘనంగా సన్మానించారు. సామాన్య ప్రజలు సైతం ప్రవీణ్ మహారాజ్ పై చూపిన ప్రేమను అటు అధికారులు ఇటు రాజకీయ నాయకులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పండితుడిగా మంచి పేరు ప్రఖ్యాత సాధించుకున్న ప్రవీణ్ మహారాజ్ మారుతి మందిరంలో ఎన్నో ఏళ్ల నుండి ప్రధాన అర్చకుడు హదాలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా స్థానాన్ని కల్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణ వీడీసీ చైర్మన్ గంగాధర్ పట్వారి, బోధన్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ శ్రీనివాస్, ఎస్ హెచ్ ఓ వెంకట నారాయణ, శివాలయం చైర్మన్ హరికాంత్ చారి, మారుతి మందిర్ చైర్మన్ గుండేడి శంకర్, గ్రామ పెద్దలు ప్రదీప్ గుప్తా, తంబు సేట్, బోధన్ బ్రాహ్మణ సేవా సమాజ్ గౌరవ అధ్యక్షులు వినోద్ పట్వారి, ప్రధాన కార్యదర్శి ఉమానంద్, వైద్య మహిళా అధ్యక్షురాలు మనోజ్ మనిషా వైద్య, ఏక చక్ర తిరంగా సమితి అధ్యక్షులు అంకు మహేష్, మాజీ కౌన్సిలర్ ఆంకు దామోదర్, సంతోష్ రెడ్డి, వీడీసీ ప్రధాన కార్యదర్శి బుజ్జి శంకర్, విడిసి కోశాధికారి శ్రీనివాస్, సంగ్రామ్, బోదు శేఖర్ శంకర్, తేల్ల కిరణ్, లక్ష్మణరావు పాటిల్, సిరిగిరి మాధవరావు, సేవా సంస్థాన్ అధినేత పద్మా సింగ్, బోధన్ పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుని దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిజెపి



**ముస్తాబాద్ ఆగస్టు 25 (జనం సాక్షి):**నిన్న కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి దొంగ ఓట్లతో గెలిచిందని బండి సంజయ్ కుమార్ పై చేసిన అనుచిత వాక్యాలపై ఖండిస్తూ. ముస్తాబాద్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ దిష్టిబొమ్మను పోలీసుల తోపులాటలో దగ్నం చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారు, యురియా కొరత తీర్చలేని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం బండి సంజయ్ రెండుసార్లు ఎంపీగా ప్రజలు గెలిపించారు. హెూం శాఖ సహక మంత్రిగా పనిచేస్తూ అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారు ఈ కార్యక్రమం లో బిజెపి మండల ప్రధా నకార్యదర్శి ఎదునూరి గోపి కృష్ణ, మహేశ్వరీ, జిల్లా కార్యదర్శి మీసా సంజీవ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, కరెడ్ల మల్లారెడ్డి,తిరుపతి, జనార్ధన్, మీసా శంకర్ , శ్రీనివాసా రావు, నరేష్, పద్మా,సాయి, విజయ్, కదిరే తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలను పరమార్శ

**సదాశివ నగర్ ఆగస్టు 25 (జనం సాక్షి )** మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తలు అయిన వడ్ల రాజమౌళి, కుంట ప్రతాప్ రెడ్డి కుటుంబాలను కామారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీ నీలం చిన్నరాజులు సోమవారం పరామర్శించారు. ఇటీవల వారి కుటుంబ సభ్యులు మరణించగా, బాధితుల పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గరిడే రవీందర్ రావు, మండల అధ్యక్షుడు కుంట రాంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తిరుమల చక్రధర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగారెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ సాయిలు, మండల ఉపాధ్యక్షులు సాగర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు సాయిరెడ్డి, గంగాధర్, రాజారెడ్డి శక్తికేంద్ర నాయకులు సత్యం రెడ్డి పూర్వ కార్యకర్త సుదర్శన్ రెడ్డి, బూతు అధ్యక్షులు మహేష్, నవీన్, నారాయణ రెడ్డి, రమేష్ రెడ్డి, కార్యకర్తలు ఆకుల శ్రీకాం త్(%bjym%), నవీన్ రెడ్డి, (%bjym%) కిషన్, భాస్కర్ శేఖర్ దిలీప్ రెడ్డి, రమేష్ రెడ్డి, సందీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## పురాతన నిర్మాణాలు భావితరాలకు అందించాలి



**సదాశివ్ నగర్ ఆగస్టు 25 (జనం సాక్షి)** పురాతన కట్టడాలను కూల్చివే యకుండా వాటిని పరిరక్షించి భావితరాలకు అందించాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సదాశివనగర్ మండల ప్రధాన కార్యదర్శి మాలోత్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. సోమావారం ఆయన మాట్లాడుతూ దాదాపు 600ఏళ్ల చరిత్ర కలిగిన తిరుపతిలోని హాథిరాం బాబాజీ మఠం కూల్చివేతపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒకసారి పునః:సమీక్షించుకోవాలని అన్నారు .హాథీరాంజీ మఠానికి పెద్ద సంఖ్యలో బంజారాలు, సుగాలీలు,లంబాడీ భక్తులు భారతదేశం నలుమూలల నుండి దర్శనం చేసుకోవటానికి వస్తారని తెలిపారు .అలాంటి మఠాన్ని కూల్చివేయడం పట్ల అక్కడి ప్రభుత్వం ఒకసారి ఆలోచించాలన్నారు. వెంకటేశ్వర స్వామితో పాచికలు ఆడిన స్వామివారి తొలి భక్తుడైన హతిరాం మఠ్టం తొలగించడం సరికాదన్నారు. చరిత్రకు అద్దంపట్టే నిర్మాణాల ను కాపాడాలని కానీ వాటిని కూల్చడం సరికాదన్నారు. పురాతన కట్టడాలు భావితరాలకు మన పూర్వీకుల జ్ఞాపకాలను తెలియజేస్తాయని వివరించారు . వాటిని చరిత్ర నుంచి తొలగించడం కరెక్ట్ కాదని విజయ్ కుమార్ చెప్పుకొచ్చారు .

## వేతనాలు వెంటనే విడుదల చేయాలి ఎస్టియు డిమాండ్



**ముస్తాబాద్ ఆగస్టు 25( జనం సాక్షి):** ఎస్ టి యు సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని పాఠశాలలో 100% సభ్యత్వం స్వీకరించి అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు ఎంపీపీ ఎస్ చికోడు పాఠశాలలో ఎస్టియు ముస్తాబాద్ మండల శాఖ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్, ఎన్నికల అధికారిగా ప్రధాన కార్యదర్శి రేవోజు సదానందం ఉన్నారు. ఎన్నికలలో ఎస్ టి యు, ముస్తాబాద్ మండల అధ్యక్షులుగా తన్నీరు శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శిగా పోరండ్ల శ్రీనివాస్, కోశాధికారిగా కొంక రాము, ఉపాధ్యక్షులుగా రుద్రోజు లక్ష్మణ్, మహిళ ఉపాధ్యక్షులుగా బిందు మాధవి, జిల్లా కార్యదర్శిగా కుర్ర కన్నయ్య, కార్యదర్శులుగా అనిల్, శంకరమ్మ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ టి యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మొగిలి లక్ష్మణ్, రేవోజు సదానందం నూతన మండల శాఖను అభినందించారు. ఉపాధ్యాయ, విద్యా సమస్యలపై ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. జిల్లాలో స్కావెంజర్ల వేతనాలు విడుదల చేయాలని, ఈ సంవత్సరం స్కావెంజర్ల నియామకానికి ఉత్తర్వులు విడుదల చేయాలని కోరారు.

## తిగల్ గ్రామంలో ఆయుష్ వైద్య శిబిరాలు




**వీణవంక ఆగస్టు 25 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో ప్రస్తుతం వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు పచ్చకామెర్లు,వైరల్ జ్వరాలు బారినపడి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ వారు గ్రామంలో ఆయుర్వేద, హోమియోపతి,యునాని మందులు రోగులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ సంధ్య రాణి ,యునాని వైద్యాధికారి డాక్టర్ మౌనిక,హోమియో వైద్య అధికారి డాక్టర్ రాధకృష్ణ మోహన్,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వరుణా,కరీంనగర్ ఆయుష్ డిపిఎం ప్రవీణ్ కుమార్,ఫార్మసిస్టులు నాగరాణి ,పావని, సిబ్బంది రమేష్,రాజేష్,ఆయుష్ యోగ శిక్షకులు దేవునూరి శ్రీనివాస్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## జనహిత పాదయాత్రలో ముస్తాబాద్ కాంగ్రెస్ నాయకులు



**ముస్తాబాద్ ఆగస్టు 25 (జనం సాక్షి):** ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో చొప్పదండి నియోజకవర్గ పరిధిలోని గంగాధర మండలంలోని వెంకటయ్యపల్లి గ్రామంలోని ఎల్ కె గార్డెన్స్ లో ఉమ్మడి కరీంన గర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ , పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి , ముస్తాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలా బాల్ రెడ్డి, పోతుగల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలరాణి , వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, కొండం రాజు రెడ్డి, పెద్దిగారి శ్రీనివాస్, శీల ప్రశాంత్, భాను, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షులు వనిత, ఎస్ఎస్ఎల్ మండల అధ్యక్షులు తలారి న కదిరి సత్యం గౌడ్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు



## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం సత్వరమే

**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 25 (జనం సాక్షి) :**ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 102 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మంథని, (జనంసాక్షి) :** మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ దుద్దిళ్ల శ్రీనుబాబు, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఆదేశాల మేరకు రామగిరి మండలంలోని రాజపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు మాటేటి రాజమల్లు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబాన్ని రాజపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసేట్టి తిరుపతి పరామర్శించి, రూ. 3,000/- ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలవేన శ్రీకాంత్ ముదిరాజ్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కన్నూరి వెంకటి, తోకల రాకేష్, బండి పవన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో ఇంటింటి సర్వే



**సదాశివ నగర్ ఆగస్టు 25 ( జనం సాక్షి)** సదాశివనగర్ మండల సమాఖ్య సమావేశము జరిగినది. ఈ సమావేశానికి మండల సమాఖ్య అధ్యక్షురాలు బాలం బాయి గారు అధ్యక్షత వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో చర్చించిన అంశాలు సోషల్ మొబిలైజేషన్ అనగా మండలంలోని ప్రతి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి సంఘంలో లేని మహిళలను గుర్తించి, దివ్యాంగులను గుర్తించి ,వృద్ధులను గుర్తించి, కిషోర్ బాలికలను గుర్తించి వీళ్ళందర్నీ కూడా సంఘంలో చేర్పించాలని చర్చించడం జరిగినది. బ్యాంకు లోన్ కు సంబంధించి అందరు కూడా బ్యాంకులోను తీసుకొని ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు వాడుకొని తీసుకున్న లోను సక్రమంగా చెల్లించాలని గ్రామాలలో చదువుకొని పదో తరగతి వరకు మానేసి ఉన్న పిల్లల కొరకు ఐటిఐ లో చేర్పించుటకు వారికి సాంకేతిక విద్య అందించడం కొరకు ఇందిరమ్మ గ్రామాలకు సంబంధించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టుకుంటున్న వారికి ఆర్థిక సాయం అందించుట గురించి మాట్లాడటం జరిగినది. అదేవిధంగా ఎంటర్ప్రైజెస్ అనగా వ్యవసాయ అనుబంధ జీవనోపాదులు మరియు వ్యవసాయతర జీవనోపాదులు ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏపిఎం ప్రసాద్, డిపిఎం సురేష్ కుమార్, సార్ ఎంపీడీవో సంతోష్ కుమార్, సీసీలు గొర్రె రాములు, ఆంజనేయులు, అబ్బ లింగం, నరేందర్, కృష్ణ అంజలి ,సౌజన్య, లత, అకౌంటెంట్ రమేష్ అన్ని గ్రామ సంఘాల అధ్యక్షురాలు పాల్గొనడం జరిగినది.

# భారాసలో చేరిన అంజిరెడ్డి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 25 (జనం సాక్షి) :**కామారెడ్డి జిల్లా రైతుబంధు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అంజిరెడ్డికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి తమ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని ఆయన స్పష్టం చేశారు. బాన్సువాడ నియోజకవర్గంలో ఉన్న పరిస్థితులపై చర్చించారు. అంజిరెడ్డి సతీమణి దుద్దాల భారతి మాజీ జడ్పీటీసీ కాగా, అయన బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డికి నమ్మిన బంటు. అయన చేరిక ఎటు దారి తీస్తుందోనని బాన్సువాడ నియోజకవర్గం భారీగా చర్చ జరుగుతోంది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రితో పాటు పార్టీ సీనియర్ నాయకులు షేక్ జుబేర్, మోచి గణేష్, చందర్ తదితరులున్నారు.

## నేడు రాజన్న ఆలయ అభివృద్ధిపై పవర్ ప్రజెంటేషన్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 (జనంసాక్షి)** వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధిపై మంగళవారం సాయంత్రం పవర్ ప్రజెంటేషన్ చేనున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి కొరకు ఇప్పటికే శృంగేరి పీఠాధిపతుల అనుమతులు తీసుకున్నారు. రాజన్న ఆలయ అభివృద్ధి చేస్తున్న క్రమంలో భక్తులకు స్వామివారి దర్శన సౌకర్యం కోసం భీమేశ్వర ఆలయంలో దర్శన సౌకర్యాలు కల్పించేందుకు పనులు ప్రారంభించారు. పవర్ ప్రజెంటేషన్ లో రాజన్న ఆలయ అభివృద్ధి ఏ రకంగా ఉండబోతుందనే విషయం నేడు తెలవనుంది.

## ఎంపీ అరవింద్ ధర్మపురికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



**బోధన్, ఆగస్టు 25 ( జనంసాక్షి ) :** ఎంపీ అరవింద్ ధర్మపురి జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాశ్ రెడ్డి, వ డ్డీ మోహన్ రెడ్డిలు ఎంపీ అరవింద్ ధర్మపురి ఇంటికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలపడంతో పాటు జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎంపీ అరవింద్ ధర్మపురి మున్ముందు మరిన్ని ఉన్నతశిఖరాలనుఅధిరోహించడంతోపాటుఆయురారోగ్యాలతోఉండాలని దేవున్ని ప్రార్థించారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వైద్య శిబిరం



సుల్తానాబాద్,ఆగస్టు 25(జనంసాక్షి) : కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం, భూపతిపూర్ లో రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం కింద ఆర్ బి ఎస్ కే టీం, సుల్తానాబాద్ నాలుగు రోజుల వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ వైద్య శిబిరంలో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అనారోగ్య సమస్యలు అనగా రక్తహీనత సమస్యలు, నెలసరి సమస్యలు,దంత, నేత్ర ,చర్మ సంబంధ సమస్యల గుర్తించి వారికి సరియైన వైద్యం అందించడం జరిగింది.. అంతేకాకుండా,ఆరోగ్య సంబంధిత అలవాట్లు వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కార్యక్రమము నిర్వహించారు.గత సంవత్సరము కూడా రక్తహీనత నేత్ర సంబంధ వ్యాధులను గుర్తించి వారికి సరైన ట్రీట్మెంట్ కూడా ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ స్వప్న, డాక్టర్లుఅనిత, మల్లేష్, ఏఎన్ఎం,సఫియా బేగం, ఫార్మసిస్ట్ మమత, కేజీ విబి ఏఎన్ఎం సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## 25 నుండి మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు




సుల్తానాబాద్,ఆగస్టు 20 (జనంసాక్షి) : సుల్తానాబాద్ మండల స్థాయి ఎస్ జి ఎఫ్ 2025 – 26వ పాఠశాలల క్రీడా పోటీలు ఈనెల 25 నుండి 28 వరకు స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి రాజయ్య తెలిపారు. మంగళ వారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కేంద్రంలో మండల విద్యాధికారి రాజయ్య అధ్యక్షతన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈనెల 25 నుండి 28 వరకు ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించేందుకు తీర్మానించడం అయిందని ఆయన తెలిపారు.25న 14,17 సంవత్సరాల బాలికలకు ఖో ఖో,కబడ్డీ, వాలీబాల్,26 న 14,17 సంవత్సరాల బాలురులకు ఖో ఖో,కబడ్డీ,వాలీబాల్, 28న బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించ బడతాయని అన్నారు. మరిన్ని వివరాల కోసం ఎస్ జి ఎఫ్ మండల కార్యదర్శి.పి.డి టి ప్రణయ్ 9618336976 ను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పి డి లు, పి ఈ టి లు వెంకటేష్, ఆసియా, సంధ్య, శ్రీవాణి, సంపత్, సత్యం, ఇక్బాల్, శివ, అజ్జు, ప్రవీణ్, వెంకటేష్, అశ్విని, జ్యోతి పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధిలో విలేకరుల పాత్ర కీలకం

### టీయూడబ్ల్యూజేఐజేయు నూతన కార్యవర్గానికి సన్మానం

### మున్నూరు కాపు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కూర సురేష్

గంభీరావుపేట ఆగస్టు 25(జనం సాక్షి) సమాజాభివృద్ధిలో పత్రిక విలేకరుల పాత్ర పనితీరు ప్రముఖమైందని మున్నూరు కాపు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కూర సురేష్ పేర్కొన్నారు. సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే ఐజేయు నూతన కార్యవర్గం టీయూడబ్ల్యూజే (ఐజేయు)2 గంభీరావుపేట నూతన కార్యవర్గం అధ్యక్షుడు అబ్దుల్ రహీం, ఉపాధ్యక్షుడు బొంగు మల్లేశం యాదవ్, ప్రధాన కార్యదర్శి చేపూరి సంతోష్ చారి, కోశాధికారి నారోజు నరేష్ చారి, సంయుక్త కార్యదర్శిలు పల్లె శ్రీనివాస్ బ్రహ్మచారి అర్జున్ రెడ్డి, సలహాదారులు సిరిపురం అంజయ్య పెరియర్ రామస్వామి ఏడబోయిన శంకర్ రమేష్ గణేష్, కార్యవర్గ సభ్యులు ఎడబోయిన నారాయణ షేక్ షబ్బీర్ మిట్టపల్లి బాలరాజు భరత్ తోక దేవదాస్ లను అయన శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పత్రికలు అభివృద్ధిలో కీలకంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేస్తాయన్నారు. వాస్తవాలను తెలియజేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికలు నిష్పక్షపాతంగా పనిచేయాలన్నారు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలియజేయడం కీలకం కావాలన్నారు.



## గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా పార్టీ ప్రతిష్టకు కృషి

◆స్థానిక సంస్థలలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలి

◆ఐక్యత తోనే అభివృద్ధి సాధ్యం



సుల్తానాబాద్,ఆగస్టు 25(జనంసాక్షి) : పార్టీలో గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడే విధంగా కృషి చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్ రావు లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మండలంలోని గర్రెపల్లి మాజీ సర్పంచ్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సుల్తానాబాద్, ఎలిగేడు, కాల్వ శ్రీరాంపూర్, మండలాలకు చెందిన పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు సింగిల్ విండో చైర్మన్ లు, ఎంపీటీసీ లు వార్డు సభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత బి ఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న నియంతృత్వ పాలన ప్రభుత్వానికి స్వస్తి పలికి ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఏర్పరిచారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అధికారం చేపట్టిన సంవత్సరన్నర కాలంలోనే ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఒక్కొక్క హామీని అమలుపరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళు తున్నారని గత పాలకులు చేసిన అప్పులను తీరుస్తూనే ప్రజల కలలను సహకారం చేసే విధంగా పాలను కొనసాగిస్తున్నారని అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేస్తూ రాష్ట్రాన్ని పురోగమన దిశగా నడిపిస్తున్నారని బి.ఆర్.ఎస్ బిజెపి పార్టీలు పొంతన లేని మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని ఒక్కొక్క వర్షపు బొట్టును ఒడిసిపట్టి ఎల్లంపల్లి ప్రాజెక్టు కడెం చెరువుల ద్వారా ప్రజలకు రైతులకు త్రాగు సాగునీరు అందిస్తుంటే అవగాహన లేని మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం మోటార్లను స్టార్ట్ చేస్తామంటూ మాట్లాడుతున్నారని అన్నారు. ఒక్కో బి ఆర్ ఎస్ మాజీ ప్రజా ప్రతినిధి అధికారం కోల్పోయిన అనంతరం మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రైతులకు యూరియా అందడం లేదని బిఆర్ఎస్ నాయకులు చెప్పులు లైన్ లో పెడుతూ రైతుల వని ప్రజలను మభ్యపెడుతున్నారని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ఆ పార్టీ నాయకులకు కర్రు కాల్చి వాత పెడతారని అన్నారు. స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పార్టీలో గ్రూపు రాజకీయాలు లేవని గెలుపు గుర్రాలకు టికెట్లు ఇచ్చి గెలిపించుకునే బాధ్యత ఎమ్మెల్సీ ఎమ్మెల్యేగా తమపై ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు మాట్లాడుతూ, తాను కాంగ్రెస్ పార్టీలో ఉండి పార్టీకి వ్యతిరేకంగా తెలంగాణ సాధన కోసం కృషి చేశానని సాధించుకున్న తెలంగాణలో అభివృద్ధి జరగాలని గతంలో బిఆర్ఎస్ పార్టీతో పని చేశానని తిరిగి అధికారం చేపట్టిన బిఆర్ఎస్ పార్టీ లో ఉన్న ప్రజా ప్రతినిధులు తమ సొంత ఆస్తులను పెంచుకునేందుకే ప్రయత్నించారు. తప్ప అభివృద్ధిని విమర్శించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలతో తాను అనేక సందర్భాలలో చర్చించానని రాహుల్ గాంధీ టీమ్ మెంబర్గా ఉండి పార్టీ ప్రతిష్టకు కృషి చేశానని పేర్కొన్నారు.. పెద్దల సభలు ఉన్న ప్రజా ప్రతినిధులు రాష్ట్రాల లో ప్రభుత్వాలు అభివృద్ధి చేపడుతుంటే సహకరించాలి తప్ప అడ్డుకోకూడదని బిజెపి రాష్ట్ర అభివృద్ధికి సహకరించకపోవడం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వం చేసిన పాపాలను పెండింగ్ బిల్లులను ప్రస్తుతం ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుస్తూ రాష్ట్ర ప్రయోజనాల కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. తాను పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన వ్యక్తిని రానున్న రోజుల్లో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు తో కలిసి అభివృద్ధిలో భాగస్వామ్యతానని నియోజకవర్గంలో స్థానిక సంస్థ ఎన్నికలలో ఎలాంటి గ్రూప్ రాజకీయాలు లేకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు గా గెలిపించే విధంగా తోడ్పడుతానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరితో కలిసి పని చేస్తానని పేర్కొన్నారు. అనంతరం పార్టీలో కలిసిన నేతలకు కండువాలు కప్పి ఆహ్వాని ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు మినుపాల ప్రకాష్ రావు, ఈర్ల స్వరూప, పార్టీ శ్రేణులు మాజీ ఎంపీపీసారయ్య గౌడ్, సయ్యద్ మస్రత్, మండల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్, పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కల్లేపల్లి జానీ, డి దామోదర్ రావు, పన్నాల రాములు, గొల్లపల్లి మాజీ సర్పంచ్ బండారి రమేష్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

### బోధన్ మున్సిపాలిటీలో

## వీధి ఆహార విక్రేతలకు పరిశుభ్రతపై ప్రత్యేక శిక్షణ

బోధన్, ఆగస్టు 25 ( జనంసాక్షి ) : బోధన్ మునిసిపల్ కౌన్సిల్ హాల్ లో సోమవారం వీధి ఆహార విక్రేతల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నేషనల్ అసోసియేషన్ ఆఫ్ స్ట్రీట్ వెండర్స్ ఆఫ్ ఇండియా, నెస్లే ఇండియా, మరియు తెలంగాణ రాష్ట్రం సంయుక్తంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ సునీత గారు మాట్లాడుతూ, "వీధి ఆహార విక్రేతలు పరిశుభ్రతను పాటించడం ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడవచ్చు," అని పిలుపునిచ్చారు. వీధి ఆహార విక్రేతలకు పరిశుభ్రత ప్రాముఖ్యత, ఆహార భద్రతా ప్రమాణాలు, వ్యాధుల నివారణ, వంట విధానం, ఆహార నిల్వ, మరియు ప్లాస్టిక్ వినియోగంపై వివరంగా అవగాహన కల్పించారు. ప్రమాణాలు పాటించకపోతే చట్టబద్ధంగా తీసుకునే చర్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా %చీూూ౮×% రాష్ట్ర అధ్యక్షుడు రంగా శాలివాన్ మాట్లాడుతూ గత 26 ఏళ్లుగా వీధి విక్రేతల హక్కుల కోసం పోరాటం చేస్తున్నాం. సర్వ్ సేఫ్ ఫుడ్ ప్రాజెక్టు కింద తెలంగాణ వ్యాప్తంగా2019 నుండి ఇప్పటి వరకు 10000 మందికి పైగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ రోజు 25 ఆగస్టు 2025 న బోధన్ లో 100 మందికి శిక్షణ ఇవ్వడం గర్వకారణం అని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ట్రైనర్ గా పొన్నాల దినకర్ మరియు రాజీవ్ కుమార్ గారు




వ్యవహరించారు.శిక్షణ అంత తెలుగు మరియు హిందీలో కొనసాగింది. వీధి విక్రేతల అభిప్రాయాలు తెలుసుకుంటూ ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. వీధి అమ్మకాపు దారుల చట్టం –2014 , ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం – 2006 , 2011 , 2023 ఉన్న నియమలపై వివరించారు...మరియు శుచి శుభ్రత , పరిశుభ్రమైన ఆహారం ప్రజలకు ఎలా అందించాలి అనేదానిగురించి ( చట్ట పరిధికి లోబడి) వివరంగా దృశ్య మాలికల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, మెప్మా టీఎంసీ శ్రీనివాస్, సీవోలు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు. ఈ శిక్షణ ద్వారా విక్రేతలకు పరిశుభ్రతపై అవగాహన పెరిగి, భవిష్యత్తులో మరింత భద్రతతో కూడిన ఆహారాన్ని అందించగలుగుతారని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన



**వేములవాడ,ఆగస్టు 25 (జనంసాక్షి):**వేములవాడ పట్టణంలోని హంసిణి డిజి స్కూల్, ధార్మిక లిటిల్ జీనియస్ స్కూల్లో సోమ వారం సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ డిపార్ట్మెంట్ వారియర్స్ విద్యార్థులకు సైబర్ మోసాలు ఎన్ని రకాలుగా జరుగుతాయో, వాటి నుండి ఎలా రక్షించుకోవాలో వివరించారు.ముఖ్య అతిథిగా హాజరైన పట్టణ సీఐ వీర ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలు, పెద్దలు అందరూ సైబర్ దాడుల బారిన పడుతున్నారు,ముఖ్యంగా చదువుకున్నవారే ఎక్కువగా మోసపోతున్నారని,తెలియని నంబర్ల నుండి వచ్చే కాల్స్కు వెంటనే స్పందించకుండా కొంత సమయం ఆలోచించి స్పందించాలి అని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినందుకు స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.సైబర్ వారియర్ జి. రాజశేఖర్ 30 రకాల సైబర్ మోసాలపై పవర్పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఫోటోలు, వీడియోల సహాయంతో పిల్లలకు అర్థమయ్యేలా వివరించారు. సైబర్ మోసాలు కేవలం పిల్లలకు మాత్రమే కాదు, చదువుకున్న పెద్దవారూ బాధితులే అందరూ ఇంటర్నెట్ వినియోగంలో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి అని ఆయన తెలిపారు. అదేవిధంగా స్కూల్ కరస్పాండెంట్ నరాల సంతోష్ మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థులు, పెద్దలు అప్రమత్తంగా మెలిగి ఆర్థిక, వ్యక్తిగత నష్టాల నుండి తప్పించు కోవచ్చు. పిల్లలు మొబైల్, ఇంటర్నెట్ను దుర్వినియోగం చేయకుండా ఉంటారు అని పేర్కొన్నారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ నరాల సంతోష్ ఆధ్వర్యంలో సీఐ వీర ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లా ప్రజలకు పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ క్షమాపణ చెప్పాలి

## బిజెపి మండల అధ్యక్షులు దంచనాల శ్రీనివాస్



**సైదాపూర్ ఆగస్టు 25 (జనం సాక్షి)** సైదాపూర్ మండలంలో బిజెపి మండల అధ్యక్షులు దంచనాల శ్రీనివాస్ సోమవారం రోజున విలేకరులతో మాట్లాడుతూ దొంగ ఓట్లు వేయడంవల్లే బండి సంజయ్ గెలిచారని చెప్పడమంటే కరీంనగర్ ప్రజలను దొంగలని చెప్పడం. ఉమ్మడి కరీంనగర్ ప్రజలను అవమానించినట్టే అని మహేశ్ గౌడ్ తక్షణమే కరీంనగర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు దంచినల శ్రీనివాస్ డిమాండ్ చేశారు బండి సంజయ్ దొంగ ఓట్లతోనే గెలిచాడు. అవి లేకుంటే బండి సంజయ్ గెలిచే వారే కాదని మహేశ్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు దారుణం. దొంగ ఓట్లని చెప్పి కరీంనగర్ ప్రజల దొంగలని అంటరా దొంగలని అవమానించడం సిగ్గు చేటు. మహేశ్ గౌడ్ కరీంనగర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. నిరంతరం కరీంనగర్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం గురించి ఆరాటపడుతూ పోరాడే బండి సంజయ్ ను ప్రజలు గుండెల్లో పెట్టుకుని గెలిపిస్తున్నరు. 2019 ఎంపీ ఎన్నికల్లో 89 వేల 500 ఓట్ల మెజారిటీతో గెలిపిస్తే.ఈసారి ఏకంగా 2 లక్షల 25 వేల ఓట్లకుపైగా బంపర్ మెజారిటీతో గెలిచింపి బండి సంజయ్ మా గుండె చప్పుడు అని చాటి చెప్పారు. అట్లాంటి నాయకుడిపై మీరా మాట్లాడేది తెలంగాణలో దొంగ ఓట్లున్నయ్. ఆ దొంగ ఓట్లతోనే బీజేపీ ఎంపీలు గెలిచారని అడ్డగోలుగా వాగుతున్న మహేశ్ కుమార్ ను అడుగుతున్నా. దొంగ ఓట్లుంటే 8 మంది ఎంపీలే ఎందుకు గెలుస్తారు మొత్తం 17 మంది బీజేపీ ఎంపీలే గెలిచే వాళ్లు కదా? తెలంగాణలో ఎనిమిది మంది ఎమ్మెల్యే సీట్లే ఎందుకు వస్తాయి దొంగ ఓట్లనే వాడుకుంటే ఏకంగా అధికారంలోకి వచ్చే వాళ్లం కదా నిజంగా ఉమ్మడి కరీంనగర్ లో దొంగ ఓట్లనే వాడుకుంటే... బండి సంజయ్ మాత్రమే ఎంపీగా బంపర్ మెజారిటీతో ఎందుకు గెలుస్తారు తెలంగాణలో దొంగ ఓట్లు ఉండటంవల్లే కాంగ్రెస్ నుండి 63 మంది ఎమ్మెల్యేలు గెలిచి అధికారంలోకి వచ్చారా దొంగ ఓట్లతోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందా పోనీ అధికారంలోకి వచ్చి 20 నెలలైంది కదా దొంగ ఓట్లను ఎందుకు తొలగించలేదు ఎన్నికల అంశం ఎలక్షన్ కమిషన్ చూస్తున్నా... ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు చేసేది రాష్ట్ర ప్రభుత్వ అధికారులే కదా మరి వాటిని ఎందుకు బయటపెట్టడం లేదు వాటిని ఎందుకు తొలగించడం లేదు సిగ్గుండాలే మాట్లడటానికి అందుకే నిజామాబాద్ ప్రజలు నిన్ను దగ్గరికి కూడా రానీయడం లేదు. కనీసం డిపాజిట్లు కూడా దక్కకుండా చిత్తుగా ఓడించిర్రు. జీవితంలో నువ్వు ఎప్పుడైనా గెలిచినవా ఎమ్మెల్యేగా పోటీ చేసిన ప్రతిసారి చిత్తుగా ఓడిపోయినవ్. ఇప్పటి వరకు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి సర్పంచ్ గా కూడా గెలవలేకపోయినవ్. నిజామాబాద్ ప్రజల దెబ్బకు తట్టుకోలేక చేతులెత్తేసి పారిపోయిన పిరికి పందవు నువ్వు. కరీంనగర్ ప్రజలే ఆశ, శ్వాసగా బతుకుతూ వారి కోసం నిరంతరం పోరాడుతున్న బండి సంజయ్ గురించా మాట్లాడేది కాంగ్రెస్ మెప్పుకోసమో, హీరో కావాలనో సంజయ్ గారిని విమర్శిస్తే జనం నమ్మడానికి సిద్ధంగా లేరనే సంగతి గుర్తుంచుకోవాలి. ఇట్లనే మాట్లాడితే స్థానిక ఎన్నికల్లో కర్రుకాల్చి వాత పెడతారనే సంగతి గుర్తుంచుకోవాలని హెచ్చరిస్తున్నాము.

# గంగమ్మ తల్లికి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కలు చెల్లించుకున్న మాజీ జెడ్పిటిసి



**నాగిరెడ్డి పేట్,ఆగస్టు 25 జనం సాక్షి...**మండలంలోని పోచారం ప్రాజెక్టు పొంగిపొర్లడంతో స్థానిక మాజీ జెడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి ప్రాజెక్టు వద్ద ఉన్న గంగమ్మ తల్లికి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ...గత 18 సంవత్సరాలుగా పోచారం ప్రాజెక్టు వద్ద కొబ్బరికాయలు కొట్టడం జరుగుతుందన్నారు.వర్షాకాలం ప్రారంభం ముందు ఐదు కొబ్బరికాయలు కొట్టి పోచారం ప్రాజెక్టు నిండిన అనంతరం 101 కొబ్బరికాయలు కొట్టడం జరుగుతుందన్నారు.ధాన్యం బాగా పండాలని ప్రజలు,రైతులు ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో పాడిపంటలతో చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా మొక్కులు మొక్కడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య,నాయకులు మోతే శ్రీనివాస్,దుర్గారెడ్డి, వంశీకృష్ణ గౌడ్,లక్ష్మీకాంతం, హనుమంత్ రెడ్డి, రాజిరెడ్డి,జయరాజ్,విజయ్ కుమార్,పీకే రాజు,,శ్రీనివాస్ గౌడ్, గోపాల్ .గాజుల గోపాల్,తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ దారుల హామీలు మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

## హలో పెన్షన్ దారులారా ఛలో రాయికల్



**రాయికల్ ఆగస్టు25 (జనం సాక్షి):**రాయికల్ మండల పరిధిలోని భూపతిపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి నక్క సతీష్ మాదిగ, కో ఇంచార్జ్ పోడేటి సునీల్ మాదిగ ఆధ్వర్యంలో వృద్ధులు దివ్యాంగులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంనికి ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు దమాల గంగారాం మాదిగ హాజరై మాట్లాడుతూ పెన్షన్ దారులకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెన్షన్ పెంచుతానని పెట్టి నమ్మించి అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలల గడుస్తున్న ఇచ్చిన హామీ పెన్షన్లు పెంచకుండా వారి బకాయిలను చెల్లించకుండా పెన్షన్ దారులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ సెప్టెంబర్ 9న హైదరాబాదులో జరగబోయే మహాగర్జన ను విజయవంతం చేయడంలో భాగంగా సెప్టెంబర్ 1న రాయికల్ మండల కేంద్రంలోని శివాజీ రెడ్డి గార్డెన్లో దివ్యాంగుల మహా గర్జన సన్నాహ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఈ సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ వస్తున్నట్లు ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు దుమాల గంగారం తెలిపారు. పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి కిషన్, ఎమ్మార్పీఎస్ రాయికల్ మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి బెక్కం వెంకటేష్, పెన్షన్దారులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్నను దర్శించుకున్న జీహెచ్ఎంసీ మేయర్



**వేములవాడ, ఆగస్టు 25 (జనంసాక్షి):**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల విజయలక్ష్మి సోమవారం. రోజున శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రీతికరమైన కోడె ముక్కు చెల్లించి, అనంతరం కళ్యాణ మండపంలో వేద పండితులు, అర్చకుల ఆశీర్వచనాలతో లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు ప్రోటోకాల్ సహాయక కార్యనిర్వాహణాధికారి గోవిందుల అశోక్ కుమార్, పర్యవేక్షకులు వేదాంతం శ్రీకాంతచార్యులు, ఓడెపు వెంకట ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ మహేష్ యాదవ్ తదితర ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన సిరిసిల్ల జిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి

**గంభీరావుపేట ఆగస్టు 25(జనం సాక్షి):**మండల కేంద్రానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల కమిటీ మెంబర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జంగం రాజులు, వేషాల శ్రీనివాస్ (టీచర్) గత 5 రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకొని సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, సోమవారం రోజున మృతుల ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అతడి మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తను కోల్పోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఎలాంటి సహాయమైనా చేయడానికి ముందుంటానని, కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిపర్స హనుమాన్లు , బండారి బాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య, ,అక్కపల్లి బాలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్, మాజీ వైస్ ఎంపీపీ జంగం కాశి రాములు, దేశెట్టి రాజశేఖర్, బంగ్లా రాజు, గౌరీ శంకర్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## తలపుల పుటలు పుస్తకం మిట్టపల్లి ప్రవీణ్‌కి

### అంకితం :బూర్ల వెంకటేశ్వర్లు



సుల్తానాబాద్,ఆగస్టు 25(జనంసాక్షి) : తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో జరిగిన బూర్ల వెంక టేశ్వర్లు రచించిన తలపుల పుటలు పుస్తకం సామజిక వేత్త బీజేపీ సీనియర్ నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ వారి సతీమణి స్వాతి గారికి అంకితం చేసా రు, ఇట్టి కార్యక్రమంలో, బూర్ల వెంకటేశ్వర్లు మాట్లా డుతూ మిట్టపల్లి ప్రవీణ్ ఆత్మీయతకు, మంచి తనా నికి,సేవతాత్పరతకు ఈ తలపుల పుటలు పుస్తకం అంకితం ఇస్తున్నానన్నారు.ఇట్టి కార్యక్రమం లో తే ర వే అధ్యక్షులు సి వీ కుమార్,నలిమేల భాస్కర్, అన్న వరం దేవేందర్, నగునూరి రామకృష్ణ,కొండి మల్లారెడ్డి,ఇతర కవులు పాల్గొన్నారు.

## నియంతల వ్యవహరిస్తున్న నాయకుడు



శంకరపట్నం ఆగస్టు 25 (జనంసాక్షి):రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ జనహిత యాత్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం శంకరపట్నం మండల కేంద్రానికి చేరుకోగా మండల కాంగ్రెస్ నాయకులు గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అప్పటికే అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న లింగాపూర్ గ్రామానికి చెందిన కోడూరు సమ్మయ్య అనే అంబేద్కర్ వాది, దివ్యాంగుడు తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని మహేష్ కుమార్ గౌడ్ కు వినతి పత్రం అందించారు. దానికి సానుకూలంగా స్పందించిన మహేష్ కుమార్ గౌడ్ ఇల్లు వచ్చేలా కృషి చేస్తానని సమ్మయ్యకు హామీ ఇచ్చారు. అనంతరం ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొజ్జ చంద్రమౌళి, కోడూరి సమ్మయ్య, టీపీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ మధ్య జరిగిన వాగ్వాదాన్ని చిత్రీకరిస్తున్న స్థానిక రిపోర్టర్ల పై బత్తిని శ్రీనివాస్ గౌడ్ దౌర్జన్యంగా సెల్ ఫోను లాక్కునే ప్రయత్నం చేసాడు. ఇలా సామాన్యలపై మీడియాపై శ్రీనివాస్ గౌడ్ ఒక నియంతల వ్యవహరించడాన్ని పలువురు తప్పుపట్టారు.

## ఏఎస్ఐ నుండి ఎస్సైగా పదోన్నతి పొందిన శ్రీనివాస్ రెడ్డి



గంభీరావుపేట ఆగస్టు 25 (జనం సాక్షి): గంభీరావుపేట మండలంలో ఏఎస్ఐ గా గత కొన్ని నెలలుగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రెడ్డి సోమవారం రోజున ఎస్సైగా ఎస్పీ మహేష్ బి గీతే చేతుల మీదుగా పదోన్నతి పొందిన ఆర్డర్ కాపీని తీసుకున్నారు. గంభీ రావుపేట నుండి ఎస్సైగాపదోన్నతి పొంది సిది పేట జిల్లా కమిషనరేట్ కు బదిలీ పై వెళ్లారు. గంభీరావుపేట మండలంలోనూ క్రమశిక్షణ, కృషి, నిబద్ధతతో విధులు నిర్వహించి ప్రజల మనసులు గెలుచుకున్న ఆయన, ఎక్కడ పనిచేసినా తన మానవతా విలువలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.పోలీసు అంటే కేవలం చట్టరక్షకుడు కాదు, దయతో, ధర్మంతో, న్యాయంతో సమాజానికి భరోసానిచ్చే వ్యక్తి" అనే నిర్వచనాన్ని తన ప్రవర్తనతో నిరూపించిన అధికారి శ్రీనివాస్ రెడ్డిఇలాంటి నిజాయితీ గల, మానవతా విలువలతో నిండిన అధికారి ఎస్సై పదోన్నతి పొందడం చాలా సంతోషంగా ఉందని ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

## రేషన్ డీలర్ల కమిషన్ వెంటనే విడుదల చేయాలి



సదాశివ నగర్ ఆగస్టు 25 ( జనం సాక్షి) గత ఐదు నెలల నుండి రేషన్ డీలర్లకు చెల్లించే కమిషన్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ సోమవారం తహసిల్దార్ సత్యనా రాయణ కు వినతిపత్రం అందజేశారు. ఏప్రిల్ నెల నుండి ఆగస్టు వరకు రావాల్సిన కమిషన్ ఇప్పటికీ రాలేదని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మూడు నెలల బియ్యాన్ని అదనంగా పంపిణీ చేసినట్టు, ప్రజలకు ఎవలాంటి ఇబ్బంది లేకుండా బియ్యాన్ని పంపిణీ చేసిన తమకు రావాల్సిన కమిషన్ ను ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు డీలర్లు అప్పుల పాలైనట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేరువేరుగా కాకుండా పాత పద్ధతిలోనే కమిషన్ ను చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## బోయినపల్లి మండలంలో గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలి



బోయిన్ పల్లి ఆగస్టు 25 (జనం సాక్షి) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండల కేంద్రంలో చెన్నాడి రాధమ్మ ఫంక్షన్ హాల్ లో గణేష్ నవరాత్రుల సందర్భంగా మండప నిర్వహణ కులతో పోలీసులు సమావేశం నిర్వహించారు. బోయినపల్లి మండల పరిధిలో గణేష్ నవరాత్రులు శాంతియుత వాతావర ణంలో జరగాలని గణపతి మండపాల ఏర్పా టుకు అనుమతి తప్పనిసరి అని సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు, 24/7 పర్యవేక్షణ ఉండాలని, విద్యుత్ శాఖ అనుమతులు తప్పనిసరి అని పేర్కొన్నారు.డీజేలకు అనుమతుల్లేవు,లక్కీ డ్రా, జూదం, బలవంతపు చందాలు నిషిద్ధం మద్యం సేవించి మండపాల వద్దకు రాకుండా మండప నిర్వాహకులు చూసుకోవాలని సూచించారు.సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలను పట్టించుకోకూడదని, సమస్యలు తలెత్తితే డయల్ 100 లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలన్నారు. శోభా యాత్రలు, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాం తంగా జరిగేలా గణేష్ మండప నిర్వాహకులు, శాంతి కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలని కోరారు. గణేష్ నిమజ్జనం తో పాటు మిలన్-ఉన్-నబి పండు గలు రావడంతో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి ఎస్ ఐ రమాకాంత్, పోలీస్ సిబ్బంది మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్లాతో సమావేశం




కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 25 (జనంసాక్షి) : కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సోమవారం రోజు కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల నుండి డయల్ 100 ద్వారా వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ... బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్స్ వారి వారి పరిధిలోని పాయింట్ బుక్‌లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల, సంఘవిద్రోహవ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని, వారి సమాచారాన్ని నమోదు చేసుకోవాలని తెలిపారు. రాబోయే వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్స్‌కు సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులకు పోలీసులు సూచించిన నిబంధనలు పాటించాలని తెలియజేయాలన్నారు. ( ప్రతి మండపంలో కనీసం ఒక్క కెమెరా ) తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించుకునేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ తరపున 50 సీసీ కెమెరాలను కొనుగోలు చేశామని, మరో 50 కెమెరాలను కొనుగోలు చేయనున్నామని, వాటిని ముఖ్య కూడళ్ళు, సున్నితమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ కెమెరాలను అమర్చడం, జియో టాగింగ్ చేయడం, అవసరమైనప్పుడు ఫుటేజ్ సేకరించడం వంటి విషయాలపై బ్లూ కోల్ట్స్ అధికారులకు శిక్షణ ఇచ్చామని సీపీ తెలిపారు. శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకునేలా చూడాలని ఆయన పోలీసులకు సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ, సీసీఆర్బీ శ్రీనివాస్ జి, ఇన్‌స్పెక్టర్లు సరిలాల్, వెంకటేష్ లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు



బోధన్, ఆగస్టు 25 ( జనంసాక్షి ) : బోధన్ మండలం అమ్దాపూర్ గ్రామంలో సోమవారం ప్రియతమ నాయకులు, పసిప ల్లల హృదయాలను తన గుండెల్లో పెట్టు కొని చూసే నాయకుడు, బీజేపీ కార్యక ర్తలకు అనునిత్యం అండగా ఉండే ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు సిర్ప సుదర్శన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గ్రామంలోని జగజ్జనని మహంకాళి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్దాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టై బెల్టులు పంపిణీ చేయడం జరిగింది. అలాగే ఊట్ పల్లి, కల్లుర్కి, బోధన్ మండలంలోని ఇతర గ్రామాలలో కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బోధన్ మాజీ మండల అధ్యక్షులు రాజురే మనోహర్, మండల ప్రధాన కార్యదర్శి దొనకంటి లక్ష్మా రెడ్డి, జంగం వెంకటేష్, మండల ఉపాధ్య క్షులు మోహన్ రెడ్డి, సంజీవ్ రెడ్డి ,మాజీ మండల ప్రధాన కార్యదర్శి జిలకర ప్రవీణ్, శక్తి కేంద్రం ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు ప్రజలు, విద్యార్థు లుఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## టీ-హబ్, టి-వర్క్స్ లాంటి వేదికలు రాష్ట్రానికి గర్వకారణం ఎమ్మెల్యే డా సంజయ్



మెట్ పల్లి, ఆగస్టు 25,(జనం సాక్షి)కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో కోరుట్ల,మెట్‌పల్లి పట్టణంలోని పలు డిగ్రీ కళాశాలల విద్యార్థులు హైదరాబాద్‌లోని టీ-హబ్, టి-వర్క్స్ సోమవారం బయలుదేరి సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ స్థాయి టెక్నాలజీ,ఇన్నోవేషన్ సెంటర్లు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడటం రాష్ట్రానికి గర్వకారణం. టీ-హబ్, టి-వర్క్స్ లాంటి వేదికలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచి, భవిష్యత్తులో స్టార్టప్‌ల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తాయి. కోరుట్ల నియోజకవర్గ విద్యార్థులు కూడా ఈ వేదికల ద్వారా కొత్త ఆవిష్కరణలకు ముందడుగు వేయాలని నా ఆకాంక్ష అని పేర్కొన్నారు.విద్యార్థులు ఈ సందర్శనలో భాగంగా స్టార్టప్ ప్రాజెక్టులు, ఆధునిక టెక్నాలజీ విభాగాలు, ఇన్నోవేషన్ ల్యాబ్‌లు ప్రత్యక్షంగా వీక్షించనున్నారు. ఈ అనుభవం భవిష్యత్తులో వారికి ఉపాధి అవకాశాలపై అవగాహన కలగడానికి దోహదపడనుంది...ఎమ్మెల్యే సంజయ్ ప్రత్యేక ప్రయత్నంతో నియోజకవర్గ యువతకు కొత్త దిశగా అవగాహన లభిస్తున్నదని విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## మెంగని మనోహర్ పుట్టినరోజు సందర్భంగా కేటీఆర్ ఆశీర్వాదం



ముస్తాబాద్ ఆగస్టు 25 (జనం సాక్షి):ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన రాష్ట్ర కేటీఆర్ సేన అధ్యక్షులు మెంగని మనోహర్ పుట్టినరోజు సందర్భంగా బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్న మనోహర్, ఆయన వెంట శీలం స్వామి కేటీఆర్ సేన నాయ కులు పాల్గొన్నారు

# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఆగస్టు 25(జనంసాక్షి)** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామానికి చెందిన ఎం.కవిత తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన గడ్డం పుష్పలత గ్రామ శివారు లోని 59వ సర్వే నెంబర్ లో ఉన్న ప్రభుత్వ భూమి తన కబ్జాలో ఉందని, తనకు పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అర్హత మేరకు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజిద్దాం

## మట్టి వినాయక విగ్రహా పోస్టర్ ను ఆవిష్కరించి, మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఆగస్టు 25(జనంసాక్షి) :** పర్యావరణ పరిరక్షణ కోసం మనమంతా మట్టి గణపతులను పూజించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజలను కోరారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మట్టి వినాయక విగ్రహా పోస్టర్ ను లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మనందరి పై ఉందని, మట్టి వినాయకులను పూజించాలని చేసే అవగాహన కార్యక్రమంలో భాగంగా బస్ స్టాప్, జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో వాల్ పోస్టర్లను ప్రదర్శన చేయాలని అన్నారు.కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేస్తూ పర్యావరణం పై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రంగులు ఉపయోగించి తయారు చేసిన గణపతి విగ్రహాల వలన పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని, ఎక్కువ కాలం కరగకుండా నీటిలో ఉండడం వలన నీటిలో ఉన్న స్వచ్ఛత పోతుందని, నీటిలో జీవించే ప్రాణులకు హాని కలుగుతుందని, పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని, మట్టి గణపతిని పూజించాలని ఆయన సూచించారు. మట్టి వినాయక విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడవచ్చునని ఆయన వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రంగా రెడ్డి, ఈఈ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు బిక్షపతి,కలెక్టరేట్ సూపరింటెండెంట్ బండి ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బసంత్ నగర్ గ్రామ పంచాయితీ భవనం నిర్మించాలని సైకిల్ యాత్ర





**పెద్దపల్లి,ఆగస్టు 25(జనంసాక్షి) :** పాలకుర్తి మండలం బసంత్ నగర్ గ్రామ పంచాయితీ భవనం నిర్మించాలని తువ్వ సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం సైకిల్ యాత్ర నిర్వహించారు. బసంత్ నగర్ నుండి పెద్దపల్లి కలెక్టరేట్ వరకు సైకిల్ యాత్ర కొనసాగించారు. అనంతరం జిల్లా కలెక్టరు కోయ శ్రీహర్షను కలిసి వినతిపత్రం అందజేశారు. పాలకుర్తి గ్రామ పంచాయితీ నుండి వేరుగా ఏర్పడ్డ బసంత్ నగర్ గ్రామ పంచాయితీ భవనం లేదని సతీష్ కలెక్టరుకు వివరించారు. వెంటనే నిధులు మంజూరు చేసి నూతన పంచాయతీ భవన నిర్మాణం చేపట్టాలని కలెక్టరును కోరారు. ఆయన వెంట మద్దతుగా మాజీ ఎంపీటీసీ పాత రవీందర్, వేల్పుల రాయమల్లు, గాండ్ల ప్రసాద్, కనుకయ్య, రాజ్ కుమార్, సంపత్, భరత్, ఎల్లయ్య, మంజుల, రజిత,సత్తమ్మ, భారతి, రేణుక, మల్లమ్మ, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామ పంచాయితీ భవనం నిర్మాణానికి యాత్ర చేపట్టిన సతీష్ ను పలువురు అభినందించారు.



# ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించిన బిజెపి నాయకులు

**మంథని, (జనంసాక్షి) :** బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను, వెటర్నరీ హాస్పిటల్ ను ప్రభుత్వ పాఠశాలను ప్రభుత్వ ఆసుపత్రిని కమాన్ పూర్ మండల అధ్యక్షులు కొయ్యడ సతీష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు సోమవారం సందర్శించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ వెటర్నరీ హాస్పటల్ లో సిబ్బంది కొరత, అలాగే సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులు, అలాగే వాటర్ సప్లై లేకపోవడం వంటి సమస్యలు ఉన్నాయి. అలాగే అంగన్వాడి కేంద్రం సందర్శిస్తే అందులో నీటి సమస్య కలదు. గ్రామపంచాయితీ కార్యాలయాన్ని లో పంచాయతీ కార్యదర్శి కలిసి గ్రామ సమస్యలపై వివరణ తీసుకొని సానిటైజేషన్, డ్రైనేజీ క్లీనింగ్, దోమల నివారణకు ఫాగింగ్ వంటి సమస్యలు చేయకపోవడం వల్ల గ్రామంలో విష జ్వరాలు ఎక్కువయి ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారు కావున వెంటనే గ్రామపంచాయితీ సిబ్బంది తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే కమాన్ పూర్ మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వాసుపత్రిని సందర్శించి సంబంధిత డాక్టర్ ను కలిసి ల్యాబ్ సౌకర్యాలు మందులు ఉన్నాయా..లేవా..? అని తెలుసుకున్నారు. అందులో బీపీ మాత్రలు, సీజనల్ కు సంబంధించిన దురదలు, ఎలర్జీ వంటి వ్యాధులకు మందులు లేవని చెప్పడం జరిగింది లేని మందులను వెంటనే తెప్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కోయడ సతీష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, మట్ట శంకర్, ఇరుగురాల పోషం, జంగపల్లి అజయ్, మల్లారపు అరుణ్ కుమార్, బర్ల సదానందం, పంతగాని విశ్వతేజ, పెద్దపల్లి శ్యాంసుందర్, పిల్లి చంద్రయ్య, మోర ప్రశాంత్, పిడుగు రమేష్, ఆసం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో ఉత్తర నక్షత్ర వేడుకలు

## అయ్యప్ప స్వామి కి పంచామృత అభిషేకాలు

## ఆలయం లో ప్రదక్షిణలు చేసిన భక్తులు

**మెట్ పల్లి, ఆగస్టు 25,(జనం సాక్షి)** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం అయ్యప్పస్వామి జన్మ నక్షత్రం ఉత్తర నక్షత్రం సందర్భంగా స్వామి వారి ఆలయం లో ఉదయం నుండి భక్తులు 18,51,108 వారి నచ్చినట్లు ప్రదక్షిణ లు చేశారు. అనంతరం అర్చకులు అశోక్ శర్మ,శుక్ల సాగర్ శర్మల అధ్వర్యం లో అయ్యప్ప స్వామి కీ ప్రత్యేక పుజలు నిర్వహించారు. అనంతరం ఆలయకమిటీ అధ్వర్యం లో అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకం,చకరభిషేకం నిర్వహించి ,అష్టోతర,నిత్యహరతులు, కర్పూర హారతులు ఇచ్చి భక్తులకు తీర్ద ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దొమ్మటి ప్రవీణ్, ఉపాధ్యక్షులు అంకతి భరత్ కుమార్, కోశాధికారి బందారి మారుతి,కార్యదర్శి చిలమంతుల శివ,పడిగెల నరేందర్, చెట్లపెల్లి దేవేందర్ గౌడ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# బూత్ స్థాయి కార్యకర్త కుటుంబానికి రూ లక్ష చెక్కు అందజేత

**ఎడపల్లి, ఆగస్టు 25 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలో చెందిన బిజెపి బూత్ సాయి కార్యకర్త మంగళ శేఖర్ కుటుంబానికి సోమవారం లక్ష రూపాయల చెక్కును బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావ్ చేతుల మీదుగా అందించారు. బూత్ స్థాయి కార్యకర్త మంగలి శేఖర్ కొన్ని రోజుల క్రితం మరణించడం జరిగింది. ఈ మేరకు ఎంపీ అరవింద్ బూతు స్థాయి సంక్షేమ నిధి నుండి వారి కుటుంబానికి ఒక లక్ష రూపాయిలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రామచందర్, ఎడపల్లి మండల బిజెపి నాయకులు మల్లెపూల శ్రీనివాస్, సాయి, కటకం సుధాకర్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్జీ-2లో నాలెడ్జ్ డే పై సమావేశము





**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 25 (జనంసాక్షి) :** సింగరేణిలో బొగ్గు మార్కెటింగ్, బొగ్గు తరలింపు సవాళ్లు అనే విషయాల పైన అంతర్గత అధ్యాపకులు జనరల్ మేనేజర్ (కొఆడినేషన్) ఎస్డీఎం సుభాని నాలెడ్జ్ డే పై సమావేశం నిర్వహించారు. సోమవారం ఆర్జీ-2 ఏరియాలో జీఎం కార్యలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు పవర్ ప్రజంటేషన్ ద్వారా సింగరేణిలో బొగ్గు మార్కెటింగ్ మరియు బొగ్గు తరలింపు సవాళ్లు అనే విషయాల పైన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బొగ్గు ఉత్పత్తి విద్యుత్ ఉత్పత్తి, పారిశ్రామిక అవసరాల కోసం బొగ్గు సరఫరా ఎల్లప్పుడూ సవాళ్లతో కూడుకున్నదని, రైలు రేకులు లభ్యత, రవాణా సౌకర్యాలు, మార్కెట్‌లో పోటీ, వినియోగదారుల అవసరాల మార్పులు వంటి అంశాలు ప్రధాన సవాళ్లుగా ఉన్నాయన్నారు. అలాగే సింగరేణి సంస్థ వినియోగదారులకు సమయానుకూలంగా బొగ్గు అందించే విధంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలని, మార్కెటింగ్‌లో పారదర్శకత, సమయపాలన, నాణ్యత పైనే సింగరేణి ప్రధానంగా దృష్టి సారిస్తోందని, ఈ క్రమంలో వినియోగదారుల సంతృప్తి కోసం ప్రత్యేక విధానాలు అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సంధర్భంగా ఈ నెల ఆఖరున పదవి విరమణ పొందబోతున్న జనరల్ మేనేజర్ కొఅడినేషన్ ఎస్డీఎం సుభానీని ఏరియా జనరల్ మేనేజర్ బండివెంకటయ్య, అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించి పూలబోకే అందజేశారు. ఈ సమావేశములో ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు, ఏరియా ఇంజినీర్ సుజన్ మెహ్రా, వీకేపీ ప్రాజెక్ట్ అధికారి ఏ.నెహ్రూ, ఓసిపి ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం (పర్సనల్) పి.అరవింద్ రావ్, ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, సివిల్ డిజిఎం ధనుంజయ, డిజిఎం (ఐఇడీ) మురళీకృష్ణ, డిజిఎం(ఫైనాన్స్) వెంకట రామచంద్ర, డీజీఎం (నిమ్) హుస్సైనీ, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రం వెంకటరాంరెడ్డి, ఏంవిటిసి ట్రైనింగ్ మేనేజర్ సుభాష్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, ఎస్ఇ పర్చేజ్ పండరినాద్, పర్యావరణ అధికారి వేణుకుమార్, ఐటి మేనేజ్మెంట్ ట్రైనీ అశ్వనీ, తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్

**సుల్తానాబాద్,ఆగస్టు 25(జనంసాక్షి) :** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నివాస ప్రాంతాల లో నీటి నిల్వలు లేకుండా తగు జాగ్రత్తలు పాటించాలని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ అన్నారు. సోమవారం 15 వార్డులో డెంగు పాజిటివ్ ప్రాంతంలో మలాతి స్ప్రే చేయించి దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టారు. అంతేకాకుండా నీటి నిలువలు ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేసి దోమలు నిలువ లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ తో పాటు ఏఎన్ఎం రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేటలో 11 కెవి విద్యుత్ వైర్లతో ఆగిపోయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 25,(జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట గ్రామంలోని అంబేద్కర్‌నగర్ కాలనీలో 30 ఇండ్ల పై నుండి విద్యుత్ కనెక్షన్ లేని 11 కెవి వైర్లు ఉన్నందున 30 ఇండ్ల కుటుంబాలు భయాభ్రాంతులకు గురవుతున్నారని, ప్రభుత్వం మంజూరు చేసిన 5 ఇందిరమ్మ ఇండ్లు కట్టుకొవడానికి బెస్‌మిట్ కట్టుకొని వైర్లు ఉండడంతో ఇంటి నిర్మాణాలు ఆగిపోయాని ఇట్టి వైర్లను తొలగించాలని కాలనీవాసులు సంబంధిత అధికారులను సోమవారం వేడుకున్నారు. కాలనీవాసులు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి ఇట్టి విద్యుత్ వైర్లు నారాయణపూర్ గ్రామం నుండి తమ కాలనీలోని ప్రాథమిక పాఠశాల పై నుండి ఉండగా అట్టి వైర్లతో చాలా ఇబ్బందులు ఎదుర్కొవడం జరిగిందని కాలనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకసారి పాఠశాల పై వైర్లు తెగి పడడంతో ఆ ఘటనలో ఎలాంటి ప్రమాదం జరగలేదన్నారు. దాంతో స్థానిక సెస్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకోగా అట్టి వైర్ల నుండి కరెంట్ రాకుండా చేశారన్నారు. ఈ వైర్లలలో ప్రస్తుతం విద్యుత్ ప్రసరణ లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేయగా అట్టి నిర్మాణాలు చేసుకుంటున్న మా కాలనీకి చెందిన ఇందిరమ్మ లబ్దిదారుల ఇంటి నిర్మాణాలు వైర్లు కిందికి ఉండడం వలన ఆగిపోయాయన్నారు. ఇట్టి వైర్లను ప్రజాప్రతినిధులు, అధికారులు తమ పై కరుణించి తొలగించాలని కోరుతున్నారు.




## రెస్క్యూ శిక్షణ ముగింపు కార్యక్రమము

**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 25 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా రెస్క్యూ స్టేషన్ నందు ఇనిషియల్ రెస్క్యూ లో రెండు వారాల శిక్షణ పూర్తి చేసుకొన్న 193 బ్యాచ్ ఉద్యోగులకు సర్టిఫికెట్స్ అందించే కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమనికి జనరల్ మేనేజర్ కొఆడినేషన్ ఎస్డీఎం సుభానీ ముఖ్య అతిధిగా ముఖ్య అతిధిగా హాజరై సర్టిఫికెట్స్ అందజేశారు. విశిష్ట అతిథులుగా ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య, రెస్క్యూ జనరల్ మేనేజర్ కె.శ్రీనివాస్ రెడ్డిలు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....యువ ఉద్యోగులు రెస్క్యూ శిక్షణ ద్వారా అత్యవసర పరిస్థితులలో పని చేసే విధంగా నైపుణ్యత సాధించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ విధినిర్వహణలో ఎంతగానో ఉపయోగపడుతుందని వారు అన్నారు. ఈ సంధర్భంగా ఈ నెల ఆఖరున పదవి విరమణ పొందబోతున్న జనరల్ మేనేజర్ కొఅడినేషన్ ఎస్డీఎం సుభానీని శాలువాతో ఘనంగా సన్మానించి పూలబోకే అందజేశారు. ఈ కార్యక్రమములో రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, డా.రాజేశ్వర్ రావ్, ఇన్స్ట్రక్టర్ తిరుపతి, రెస్క్యూ సిబ్బంది, శిక్షణ పూర్తి చేసుకొన్న యువ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్



**సుల్తానాబాద్,ఆగస్టు 25(జనంసాక్షి) :** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం పెద్ద చెరువు కట్ట వద్ద మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్,జెసిబి ద్వారా పిచ్చి మొక్కలను చెత్తను తొలగింపు చర్యలను చేపట్టారు.నిమజ్జన ఏర్పాట్లను త్వరతగిన పూర్తి చేసే లాగ తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు సెక్షన్ ఇంచార్జ్ రాజకుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప జన్మదిన ఉత్తర నక్షత్రం సందర్భంగా అన్నదానం

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 25,(జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్ప జన్మదిన ఉత్తర నక్షత్రం సందర్భంగా అన్నదానం కొత్త బస్టాండులో నిర్వహించారు. ప్రయాణ ప్రాంగణంలో ప్రయాణం కోసం వేచి ఉన్నవారితో పాటు పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్ష ప్రచార సమితి మండల అధ్యక్షులు చకిలం మధు, ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు దేవరాజు, శ్రీను, గురు స్వామి, జిల్లా ప్రచార కార్యదర్శి కందుకూరి రవి, చంద్రమోహన్ రెడ్డి, రాజు గౌడ్, వెంకటేష్, చింత రాజు, జిల్లా శ్రీనివాస్, శ్రీ రామోజు భాస్కర్, రాజులు పాల్గొన్నారు.



# బీజేపీ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షుడి దిష్టిబొమ్మ దహనం



**వేములవాడ గ్రామీణం, ఆగస్టు 26 (జనంసాక్షి):** బిజెపి వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో సోమవారం టి పి సి సి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ పై టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు లక్షలకు పైగా ఓట్ల మెజారిటీ ఇచ్చి బండి సంజయ్ కుమార్ ని కరీంనగర్ పార్లమెంట్ మెంబర్ గా గెలిపించుకున్న ఉమ్మడి కరీంనగర్ ఓటర్లను దొంగ ఓట్లు అనడం ఖండిస్తున్నామన్నారు. అదేవిధంగా నిత్యం ప్రజలతో ఉంటూ కరీంనగర్ పార్లమెంట్ ప్రజల శ్రేయస్సు కోసం అనేక అభివృద్ధి పనులకు నిధులను తెస్తున్నటువంటి బండి సంజయ్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలందరి ముందు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బిజెపి ఓట్ల దొంగతనం చేయాలనుకుంటే ఈరోజు అధికారంలో మీరు ఉండేవారు కాదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిలు తోట శేఖర్, వనపర్తి పరశురాములు, మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, మండల ఉపాధ్యక్షులు పల్లికొండ నారాయణ, కార్యదర్శి గుమ్మడి శ్రీనివాస్, శక్తి కేంద్రం ఇంచార్జ్ లు ఉప్పుల గౌతమ్, జంగం వంశీ, చింతకుంట గౌతమ్, బూత్ అధ్యక్షులు లింగంపల్లి కిషోర్, లక్కం తిరుపతి, మారం రాజేందర్, సాగర్ల నరేష్, సీనియర్ నాయకులు సామోజ్ గౌతమ్, కొత్తపెల్లి గంగాధర్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి, కేంద్ర మంత్రి బండి సంజయ్ పై పీసీసీ చీఫ్ వి మతి లేని వ్యాఖ్యలు

బిజెపి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసిస్తూ బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ... మహేష్ గౌడ్ కు మతిభ్రమించినట్లు ఉందని అందుకే బిజెపి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై మహేష్ గౌడ్ అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఓట్ చోరీతో 8 పార్లమెంటు సీట్లు తెలంగాణలో బిజెపి గెలిస్తే, కాంగ్రెస్ కూడా ఓట్ చోరీతో గెలిచి అధికారంలోకి వచ్చిందా అనే విషయంపై మహేష్ గౌడ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మహేష్ గౌడ్ వి దిమాక్ లేని మాటలని , ఓట్ చోరీ జరిగితే తెలంగాణలో మొత్తం 17 పార్లమెంట్ స్థానాలు ఉంటే 8 పార్లమెంట్ సీట్లు బిజెపి ఎందుకు వస్తాయని ఘాటుగా విమర్శించారు. ప్రజల కోసం, హిందుత్వం కోసం , దేశం కోసం , దేవుళ్ళ కోసం బిజెపి ఆలోచన చేస్తుంది , కొట్లాడుతుంది. వీటి కోసం బీజేపీ పనిచేస్తే మహేష్ గౌడ్ దురంకారంతో మాట్లాడుతున్నారని ఆయన ఫైర్ అయ్యారు. దేవుడు పేరు చెప్పిబిజెపి ఓట్లను బిచ్చమడుకుంటుందని మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేయడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. దేశ ప్రజలు బిజెపిని అక్కున చేర్చుకున్నారని తెలిపారు. ముఖ్యంగా దేశం ఎవరి పాలనలో భద్రంగా ఉంటుందదనే విషయం ప్రజలకు స్పష్టం గా అర్థమైందని , అందుకే వరుసగా మూడోసారి కేంద్రంలో బిజెపి (ఎన్డీఏ) సర్కార్అధికారంలోకి వచ్చిందని తెలిపారు. 55 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ గురించి ప్రజలకు అర్థమైంది కాబట్టి కాంగ్రెస్ ను ప్రజలు ఎక్కడ ఉంచాలో అక్కడ ఉంచారని , దీంతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అడ్రస్ గల్లంతు అయిందన్నారు. ఆరూ గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేసే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. 20 నెలలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని, గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం సక్రమంగా అమలు చేయలేకపోయిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజలకు చేసిన మోసం , గారడి అర్థమైందని , నేడు అ కాంగ్రెస్ పై తిరగబడే స్థితి వచ్చిందన్నారు. అందుకే ప్రజల దృష్టిని మరల్చడానికి జనహిత యాత్ర పేరిట కాంగ్రెస్ దొంగ రాజకీయ నాటకాలు మొదలుపెట్టిందని ఆయన మండిపడ్డారు. మహేష్ గౌడ్ వెంటనే కరీంనగర్ పార్లమెంటు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన ఈ సందర్భంగాడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోబిజెపి జిల్లా ఈసీ మెంబర్ బూట్ల శ్రీనివాస్, జేవైఎం మండల అధ్యక్షుడు గడ్డం అరుణ్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, బీజేవైఎం జిల్లా ఈసీ మెంబర్ బండి సాగర్, అన్నాడి రమణారెడ్డి, రామిడి మహేందర్ రెడ్డి, సుద్దాల సతీష్ , బుడిగే మహేష్ గౌడ్, కామెర వినయ్, కామర పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ దిష్టి బొమ్మ దగ్ధం

**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 25 (జనంసాక్షి) :**
42 శాతం బీసీలకు రిజర్వేషన్ విషయంలో వోట్ చోరీ విషయంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ బిజెపి గూండాలతో పిసిసి అధ్యక్షుడి దిష్టి బొమ్మ దగ్ధం చేపించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు. జనహిత పాదయాత్ర సందర్భంగా చొప్పదండి నియోజకవర్గం గంగాధర కూడలి వద్ద జరిగిన బహిరంగ సభలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పష్టంగా 42 శాతం బిసి రిజర్వేషన్ విషయంలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వోట్ చోరీ విషయంలో కూడా అదే వైఖరి వ్యక్తం చేస్తున్నారని దేవుళ్లను పూజిస్తాం ప్రజలకిచ్చిన మాట నెరవేర్చుతాం కానీ బిజెపి నాయకులకు ఎన్నికలు వచ్చాయంటేనే దేవుళ్లు గుర్తొస్తారని అన్నారని వాస్తవం మాట్లాడితే తట్టుకోలేక బిజెపి నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించడానికి పిసిసి అధ్యక్షుడి దిష్టి బొమ్మ దగ్ధం చేశారని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. బిజెపి నాయకుల వైఖరిని ఖండిస్తూ బండి సంజయ్ కుమార్ దిష్టి బొమ్మను దగ్ధం చేశామని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సమద్ నవాబ్ దన్న సింగ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దండి రవీందర్, వంగల విద్యా సాగర్, నెల్లి నరేష్, షభానా మహమ్మద్, పెద్దిగారి తిరుపతి, ముల్కల కవిత, గంగుల దిలీప్, కుర్ర పోచయ్య, యనమల మంజుల, జ్యోతి రెడ్డి, అస్తపురం తిరుమల, కీర్తి కుమార్, అష్రఫ్, ఫహాద్, జూపాక సుదర్శన్, బుర్ర నాగరాజు, మహమ్మద్ భారీ, మాసుం ఖాన్, బషీర్, విష్ణు వర్ధన్, ఆంజనేయులు, సాయిరాం, యోన తదితరులు పాల్గొన్నారు.

# ప్రణవ్ నివాసానికి కాంగ్రెస్ అగ్ర నాయకులు

✧ సింగాపూర్ లో ఘనంగా స్వాగతం పలికిన ప్రణవ్

✧ కాంగ్రెస్ మయమైన హుజూరాబాద్ ప్రధాన చౌరస్తాలు



**హుజురాబాద్, ఆగస్టు 25 (జనం సాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రజా జనహిత రెండవ విడత పాదయాత్ర కార్యకర్తల్లో మంచి జోష్ నింపింది. చొప్పదండి నియోజకవర్గంలో పాదయాత్ర ముగించుకొని వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గానికి వెళ్ళే క్రమంలో హుజూరాబాద్ మండలం సింగాపూర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో ఏఐసిసి తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,ఇతర ముఖ్య నాయకులకు ఘనంగా స్వాగతం పలికారు.సింగపూర్ పంచాయతీ కార్యాలయం నుండి ప్రణవ్ నివాసానికి ర్యాలీగా వెళ్లారు.అనంతరం ఆయన నివాసంలో అల్పాహారం తీసుకొని,కార్యకర్తలకు అభివాదం చేశారు.అగ్ర నాయకుల పర్యటనతో హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీలో మంచి జోష్ నింపింది.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ స్థానాలు వచ్చేలా కృషి చేయాలని,కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా నాయకురాళ్లు,బ్లాక్ కాంగ్రెస్,బీసీ,ఎస్సీ,మైనారిటీ,యువజన,ఎన్ఎస్యూఐ,సేవాదళ్,అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# జనహిత పాదయాత్ర శ్రమదానంలో పాల్గొన్న మండల నాయకులు

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 25,(జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు షేక్ సాహెబ్, జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో గంగాధర మండలంలో సోమవారం జరిగిన జనహిత పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొని శ్రమదానం చేశారు. గంగాధర మండల కేంద్రంలో బాలుర వసతి గృహంలో ఏఐసిసి జనరల్ సెక్రటరీ, తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌తో సహా బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ ఆజమ్మతుల్లా హుస్సేనితో కలిసి శ్రమదానంలో సహేబ్, వంగ గిరిధర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# నూతన గోదాము నిర్మించాలని వినతి



**సదాశివ నగర్ ఆగస్టు 25 ( జనం సాక్షి)**
మండలంలోని మోడేగం గ్రామంలో శిధిలావస్థలో ఉన్న గోదామును తొలగించి నూతనంగా గోదాం నిర్మాణం చేపట్టాలని కోరుతూ రైతులు సోమవారం పద్మాజీవాడి సింగిల్ విండో కార్యదర్శి దేవేందర్ కు వినతిపత్రం అందజేశారు. నూతనంగా గోదాం నిర్మాణం చేపడితే రైతులకు అందుబాటులో ఎరువులు ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో ముడేగాం గ్రామానికి చెందిన అన్ని పార్టీల రైతులు పాల్గొన్నారు.

# బీజేపీలో చేరిన పెగడాపల్లి మాజీ ఎంపీటీసీ దంపతులు

**బోధన్, ఆగస్టు 25 ( జనంసాక్షి ) :**
బోధన్ మండలం పెగడాపల్లి మాజీ ఎంపీటీసీ జయశ్రీ భూమ్ రెడ్డి దంపతులు సోమవారం బోధన్ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్, బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, ఎంపీ ధర్మపురి అరవింద్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. వారితో పాటు సిద్ధాపూర్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్, వార్డు మెంబర్లు, కార్యకర్తలు సుమారు 30 మంది కార్యకర్తలు.బీజేపీ పార్టీలో చేరారు.



# తెలంగాణలో దొంగోట్లు వల్లే బండి సంజయ్ గెలిచారు: మహేష్ కుమార్ గౌడ్ వాఖ్య

**మహేష్ కుమార్ గౌడ్ దిష్టి బొమ్మ దగ్ధం**

**దొంగ ఓట్లు ఉంటే ఎంపిలే 8 ఎలా గెలుస్తారు**

**దొంగట్లు వేస్తే 17 ఎంపీలు గెలిచేది కదాలి**

**దొంగ ఓట్లు ఉంటే రాష్టంలో ప్రభుత్వం బీజేపీ వచ్చేది కదా**

**కథలాపూర్, ఆగస్టు 25( జనం సాక్షి)**

కథలాపూర్ మండలంలో కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మహేష్ కుమార్ గౌడ్ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది మండల అధ్యక్షులు మల్యాల మారుతి మాట్లాడుతూ.పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ చేస్తున్నది ప్రజా హిత యాత్ర..పిచ్చి యాత్ర. "కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ ను ఖతం చేసే యాత్ర". జగిత్యాల, చొప్పదండి, కరీంనగర్ లో దొంగ ఓట్లు వేయడంవల్లే బండి సంజయ్ గెలిచారని చెప్పడమంటే కరీంనగర్ ఉమ్మడి ప్రజలను దొంగలని చెప్పడమే. ఉమ్మడి కరీంనగర్ ప్రజలను అవమానించిన మహేశ్ గౌడ్ తక్షణమే కరీంనగర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి.బండి సంజయ్ బీసీ కాబట్టే బీజేపీ అధ్యక్ష పదవి నుండి తీసేశారని మహేశ్ గౌడ్ గతంలో చెప్పిండు. ఇప్పుడేమో బండి సంజయ్ దేశ్ ముఖ్, దొర అని మాట్లాడుతున్నడు. ఎప్పుడు ఏం మాట్లాడుతున్నడో ఆయనకే అర్ధం కావడం లేదు. బహుశా ఆయనకు మతి భ్రమించినట్లుంది. మహేశ్ గౌడ్ ను ఎర్రగడ్డ మెంటల్ ఆసుపత్రిలో చేర్పించాలి.పొద్దున్నే లేస్తే కరీంనగర్ ప్రజలకు ఏం చేయాలని తపించే కరినగరం ముద్దుబిడ్డ బండి సంజయ్. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు తూట్లు పొడిచి కరీంనగర్ ప్రజలకు వెన్నుపోటు పొడిచిన పార్టీ కాంగ్రెస్. ప్రతి గ్రామ పంచాయతీకి నిధులు తీసుకొచ్చిన ఘనత బండి సంజయ్ దే. మరి కాంగ్రెస్ పార్టీ ఈ 20 నెలల పాలనలో ఒక్క పంచాయతీకైనా నయాపైసా అయినా ఇచ్చిందా? దేశంలో 20 నెలల్లో పంచాయతీలకు ఒక్కపైసా ఇయ్యని ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ దే. ఒక్కటంటే ఒక్క పనైనా చేసిందా? ఫలానా పని చేసినం. కరీంనగర్ కు ఇచ్చిన ఫలానా హామీ నెరవేర్చినం అని చెప్పే దమ్ముందా మీకు? మీకు దమ్ముంటే కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధి గత 20 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలి.హిందూ ధర్మం కోసం, సనాతన ధర్మం కోసం నిరంతరం పోరాడే పార్టీ బీజేపీ, పోరాడే నాయకుడు బండి సంజయ్. రంజాన్ పండుగలకు, మక్కా పర్యటనకు ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటే ఎన్నడైనా కాంగ్రెస్ నేతలు స్పందించారా? గోమాతలను వధిస్తుంటే ఎన్నడైనా మాట్లాడారా? బైంసా అల్లర్లు, పాతబస్తీ అల్లర్లుసహా తెలంగాణలో మైనారిటీ మూకలు హిందువులపై దాడులు చేసి ఇండ్లు తగలబెడితే ఎన్నడైనా నోరు మెదిపారా? 15 నిమిషాల టైమిస్తే హిందువులను ఖతం చేస్తామని అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడితే మాట్లాడారా?

42 శాతం బీసీ రిజర్వేషన్ల పేరుతో 10 శాతం రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టి బీసీల గొంతు కోస్తుంటే నోరెందుకు మెదపడం లేదు? ఢిల్లీలో రాహుల్, ఒవైసీ, రేవంత్ రెడ్డి, మీరు కలిసి బీసీల పేరుతో ముస్లింలకు లాభం చేకూర్చాలని కుట్ర చేసింది మీరు కాదా? అందుకే బీసీలకు 5 శాతం రిజర్వేషన్లు మాత్రమే కల్పించి 10 శాతం రిజర్వేషన్లు కట్టబెట్టాలని బిల్లు రడీ చేసింది మీరు కాదా? బీసీ నాయకుడివైన నువ్వెందుకు మాట్లాడలేదు? మైనారిటీ ఓట్ల కోసం హిందువులకు అడుగడుగునా అన్యాయం చేస్తుంటే ఎన్నడైనా మాట్లాడారా? హిందువులపై దాడులు చేస్తున్న ఎంఐఎంతో పొత్తేందని ఎన్నడైనా కాంగ్రెస్ ను నిలదీశారా? వీటన్నింటిపై మాట్లాడుతోంది బండి సంజయ్ బీజేపీ నాయకులే కదా? మైనారిటీ ఓట్ల కోసం హిందువులను, హిందూ దేవుళ్లను కించపర్చే సంస్కృతి కాంగ్రెస్ దే. బరాబర్ హిందువుల గురించి, హిందూ దేవుళ్ల గురించి మాట్లాడతాం. బండి సంజయ్ ఎంపీగా ఎన్నికైనప్పటి నుండి ఇప్పటి వరకు (గత ఆరేళ్లలో) కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం మొత్తం 20 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు తీసుకొచ్చిండు. కరీంనగర్ నుండి వరంగల్ వరకు 4 లేన్ విస్తరణ కోసం రూ.2,146 కోట్ల 86 లక్షలు. ఎల్కతుర్తి నుండి సిద్దిపేట వరకు విస్తరణ పనుల కోసం... రూ.578 కోట్ల 85 లక్షలు తెచ్చిండు ఎంపీ లాడ్స్, నరేగ, సీఆర్ఐఎఫ్ స్కీం కింద బోర్లు, రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, స్మశానవాటిక కాంపౌండ్ వాల్స్ పేరుతో ప్రతి గ్రామ పంచాయతీకి సగటున రూ.10 లక్షల నుండి రూ.50 లక్షల దాకా నిధులిచ్చిండు. కరీంనగర్ ప్రజల చిరకాల వాంఛ తీగలగుట్టపల్లి ఆర్వోబీ కోసం..రూ.154 కోట్ల 74 లక్షలు %జ=×ఖీ% (కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల నిధి) ద్వారా దాదాపు రూ.300 కోట్లకుపైగా తెచ్చిండు. గ్రామీణ సడక్ యోజన కింద రూ.120 కోట్ల 90 లక్షలు తెచ్చిండు. శాతవాహన యూనివర్శిటీకి 12 బీ హెూదా తీసుకొచ్చిండు. ఎస్సారార్ కళాశాలకు అటానమస్ హెూదా తెచ్చిండు.కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ కోసం రూ.51 కోట్ల 80 లక్షలు తీసుకొచ్చి ఎయిర్ పోర్టు లెక్క మార్చిండు, రుక్మాపూర్ లో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయించిండు,దశాబ్దకాలంగా పెండింగ్ లో ఉన్న జమ్మికుంట ఉప్పల్ ఆర్వోబీ పనులను పూర్తి చేయించి 1, 2 నెలల్లో ఆర్వోబీ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నడు, కరీంనగర్ ప్రజల చిరకాల వాంఛ తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణం కోసం రూ.156 కోట్లతో ప్రతిపాదనలు.నిధులివ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాకపోవడంతో.కేంద్రమే పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేసింది. పనులు కొనసాగుతున్నాయి, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని కుల సంఘాలకు భవన నిర్మాణంసహా వివిధ అభివృద్ధి పేరుతో సగటున రూ.5 లక్షల నుండి 10 లక్షల దాకా నిధులిచ్చినం. కరీంనగర్ నుండి జగిత్యాల వరకు 4 లేన్ విస్తరణ కోసం. రూ.2151 కోట్ల 35 లక్షల ప్రతిపాదనకు కేంద్రం ఆమోదించేలా చేసి అన్ని అడ్డకుంలను అధిగమిస్తూ త్వరలోనే పనులు ప్రారంభించేలా చేయబోతున్నడు.బండి సంజయ్ దొంగ ఓట్లతోనే గెలిచాడు. అవి లేకుంటే బండి సంజయ్ గెలిచే వారే కాదని మహేశ్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు దారుణం. దొంగ ఓట్లని చెప్పి కరీంనగర్ ప్రజల దొంగలని అంటరా? దొంగలని అవమానించడం సిగ్గు చేటు. మహేశ్ గౌడ్ కరీంనగర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం.నిరంతరం కరీంనగర్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం గురించి ఆరాటపడుతూ పోరాడే బండి సంజయ్ ను ప్రజలు గుండెల్లో పెట్టుకుని గెలిపిస్తున్నరు. 2019 ఎంపీ ఎన్నికల్లో 89 వేల 500 ఓట్ల మెజారిటీతో గెలిపిస్తే..ఈసారి ఏకంగా 2 లక్షల 25 వేల ఓట్లకుపైగా బంపర్ మెజారిటీతో గెలిచింపి బండి సంజయ్ మా గుండె చప్పుడు అని చాటి చెప్పారు. అట్లాంటి నాయకుడిపై మీరా మాట్లాడేది? తెలంగాణలో దొంగ ఓట్లున్నయ్. ఆ దొంగ ఓట్లతోనే బీజేపీ ఎంపీలు గెలిచారని అడ్డగోలుగా వాగుతున్న మహేశ్ కుమార్ ను అడుగుతున్నా.దొంగ ఓట్లుంటే 8 మంది ఎంపీలే ఎందుకు గెలుస్తారు? మొత్తం 17 మంది బీజేపీ ఎంపీలే గెలిచే వాళ్లు కదా? తెలంగాణలో 8 ఎమ్మెల్యే సీట్లే ఎందుకు వస్తాయి? దొంగ ఓట్లనే వాడుకుంటే ఏకంగా అధికారంలోకి వచ్చే వాళ్లం కదా? నిజంగా ఉమ్మడి కరీంనగర్ లో దొంగ ఓట్లనే వాడుకుంటే.బండి సంజయ్ మాత్రమే ఎంపీగా బంపర్ మెజారిటీతో ఎందుకు గెలుస్తారు? తెలంగాణలో దొంగ ఓట్లు ఉండటంవల్లే



కాంగ్రెస్ నుండి 63 మంది ఎమ్మెల్యేలు గెలిచి అధికారంలోకి వచ్చారా? దొంగ ఓట్లతోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందా? పోనీ అధికారంలోకి వచ్చి 20 నెలలైంది కదా? దొంగ ఓట్లను ఎందుకు తొలగించలేదు? ఎన్నికల అంశం ఎలక్షన్ కమిషన్ చూస్తున్నా..ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు చేసేది రాష్ట్ర ప్రభుత్వ అధికారులే కదా? మరి వాటిని ఎందుకు బయటపెట్టడం లేదు? వాటిని ఎందుకు తొలగించడం లేదు? సిగ్గుండాలే మాట్లాడటానికి? అందుకే నిజామాబాద్ ప్రజలు నిన్ను దగ్గరికి కూడా రానీయడం లేదు. కనీసం డిపాజిట్లు కూడా దక్కకుండా చిత్తుగా ఓడించిర్రు. జీవితంలో నువ్వు ఎప్పుడైనా గెలిచినవా? ఎమ్మెల్యేగా పోటీ చేసిన ప్రతిసారి చిత్తుగా ఓడిపోయినవ్. ఇప్పటి వరకు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి సర్పంచ్ గా కూడా గెలవలేకపోయినవ్. నిజామాబాద్ ప్రజల దెబ్బకు తట్టుకోలేక చేతులెత్తేసి పారిపోయిన పిరికి పందవు నువ్వు. కరీంనగర్ ప్రజలే ఆశ, శ్వాసగా బతుకుతూ వారి కోసం నిరంరతం పోరాడుతున్న బండి సంజయ్ గురించా మాట్లాడేది? కాంగ్రెస్ మెప్పుకోసమో, హీరో కావాలనో సంజయ్ ని విమర్శిస్తే జనం నమ్మడానికి సిద్దంగా లేరనే సంగతి గుర్తుంచుకోవాలి. ఇట్లనే మాట్లాడితే స్థానిక ఎన్నికల్లో కర్రుకాల్చి వాత పెడతారనే సంగతి గుర్తుంచుకోవాలని హెచ్చరిస్తున్నాం ఈ కార్య క్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వ ర్రావు, మాజీ మండల అధ్యక్షులు కంటే సత్యనారాయణ, సీనియర్ నాయకులు బద్రి సత్యం,గాందారి శ్రీను, బీజేవైఎం మండల అధ్యక్షులు అరె శివ,ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి,ఉపాధ్యక్షులు అల్గొట్, దండిక లింగం, ప్రమోద్,కోశాధికారి వొడ్డాటి సునీల్,కల్లెడ ప్రసాద్, మల్యాల శ్రీకర్,మామిడిపెల్లి ప్రవీణ్,అన్నం మహేష్,సాయిరెడ్డి, సాంతారం పాల్గొన్నారు.

# హై లెవెల్ మంతెన పనులు త్వరగా పూర్తి చేయాలి.. కోడ రమేష్

## ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత..

**గంభీరావుపేట ఆగస్టు 25(జనం సాక్షి):**

భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండలం అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు పాదయాత్రగా భారీ ర్యాలీని నిర్వహించి గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా , రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ స్థానికంగా ఉన్న సమస్యలలో గంభీరావుపేట పట్టణ కేంద్రంలోని కూరగాయల మార్కెట్ యార్డును గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కూలగొట్టి మోడ్రన్ మార్కెట్ నిర్మిస్తామని చెప్పి నేటికీ పనులు ప్రారంభం కావడం కాకపోవడం తో రైతులకు వాళ్లకు ఎండకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మరియు గంభీరావుపేట లింగన్నపేట హై లెవెల్ బ్రిడ్జి పనులను ప్రభుత్వం త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు కొత్తపల్లి ఎల్లమ్మ గుడి నుండి శిలాజి నగర్ వరకు డబుల్ రోడ్డు వేయాలని ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు,

**మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మ దగ్నం..**


నిన్నటి రోజు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మ దగ్నం



చేశారు మండల అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూజగిత్యాల చొప్పదండి కరీంనగర్లో దొంగ ఓట్లు వేయడం వల్ల బండి సంజయ్ గెలిచారని చెప్పడం బాధాకరమని, తక్షణమే మహేష్ కుమార్ గౌడ్ కరీంనగర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గడ్డమీద ప్రసాద్ రెడ్డి మైనార్టీ మోర్చా అధ్యక్షులు వాజిద్ హుస్సేన్ ముఖ్య నాయకులు గంట అశోక్ రాజేందర్ రెడ్డి లక్ష్మీపురం రాజు గౌడ్ డాక్టర్ సత్యనారాయణ. సర్వోత్తమ్ ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు బి నర్సింలు నాయకులు చంద్రం యాదవ్ అంజన్ రావు దేవేందర్ యాదవ్ అరవింద్ గౌడ్ రాజేష్ రాజు నరేష్ ఎల్లం తిరుపతి నారా గౌడ్ రాజిరెడ్డి నవీన్ అనిల్ బంగ్లా శ్రీధర్ గౌడ్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# కష్ట కాలంలో రైతులకు అండగా మంథని సహకార సంఘం..!

**మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



మంథని, (జనంసాక్షి) : కష్ట కాలంలో రైతులకు యూరియా అందిస్తూ మంథని సహకార సంఘం అండగా నిలుస్తుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. సోమవారం సాయంత్రం పిఏసిఎస్ మంథని లో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ.. రైతులకు ఈ సీజన్ లో ఎలాంటి ఇబ్బందులు కలవద్దని భావించి ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీమాల , సంబంధిత అధికారుల కృషి తో ముందస్తు ప్రణాళికతో యూరియా బస్తాలను సహకార సంఘానికి తెప్పించి యూరియా బస్తాల కొరత లేకుండా రైతుల అవసరాలను తీరుస్తున్నామని తెలిపారు. గత సీజన్ లో తేది.01-04-24 నుంచి తేది.24-08-24 వరకు 7206 బస్తాలు విక్రయించగా, ఈ సీజన్ లో తేది.01-04-25 నుంచి తేది.24-08-25 వరకు 16127 బస్తాలు విక్రయించడం జరిగిందని తెలిపారు. రైతులు ఎక్కువగా సహకార సంఘం మీదనే ఆధారపడుతున్నందున వారి అవసరాలకు అనుగుణంగా యూరియా బస్తాలు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. రైతులు ఏ మాత్రం అధైర్య పడవద్దని, రైతులకు అవసరాలకు అనుగుణంగా యూరియా కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.